


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 5, డిసెంబర్ 2024 16 పేజీలు


## ఇందిరమ్మ రాజ్యంలో యువ వికాసానికి

# బాటలు

- విలక్షణమైన తీర్పుతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు
- ఎకరంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం చెప్పని కేసీఆర్
- 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలి
- ఏడాది పాలనలో 55వేల 143 ఉద్యోగాలు భర్తీ చేశాం
- గుజరాత్‌లో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు సిద్ధమా ?
- 1.53కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించాం
- దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు 2లక్షల వరకు రుణ మాఫీ
- రాబోయే పది సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం, రామగుండానికి రేపు ఎయిర్‌పోర్ట్ తెస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పెద్దపల్లి జిల్లాలో యువ వికాసం విజయోత్సవ సభ
- రూ.1024 కోట్ల 90లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమిలో బస్ డిపో కేటాయిస్తూ ఉత్తర్వులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణపై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో యువ వికాసానికి బాటలు వేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



2 లో..

## ఏడాది కాలంలో పదేళ్ల

# అభివృద్ధి సాధించాం

**- వేల కోట్లతో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి**

**- ముఖ్యమంత్రి సభలో మంత్రి శ్రీధర్‌బాబు**



మంథని - ప్రభాతవార్త: గత పదిసంవత్సరాలు పెద్దపల్లి జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడిపోవటంతో పాటు ఏలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని రాష్ట్రంలో ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దపల్లి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి వేలకోట్లతో పనులు పాగుతున్నాయని పదేళ్లలో జరగని అభివృద్ధి కేవలం సంవత్సర కాలంలో జరిగిందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు.

2లో...

## రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన

# కొనసాగుతుంది



2 లో..

**మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్, ప్రభాతవార్త: మానవ సహజ కార్యక్రమంలో భగవంతుడి సంకల్పం ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలో ఆయన పర్యటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం నుండి 9 వ తేది వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఏడాది కాలంలో పదేళ్ల అభివృద్ధి సాధించాం

మొదటి పేజి తురువాయి..

బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లాలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కోట్లల్లో జరిగాయని ఆయన అన్నారు. జిల్లాకేంద్రంలో బస్‌డిపో ఏర్పాటుతో పాటుపెద్దపల్లికి రూ.82కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులుమంజూరైయ్యాయని అన్నారు. అదేవిధంగా మంథని గోదవరి నదిపైన వంతెన నిర్మాణం కోసం రూ.125కోట్లు మంజూరైయ్యాయని రూ.162కోట్లతో మంథనికి బైపాస్‌రోడ్డు రింగురోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరైయ్యాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రి రూ.22కోట్లతో నిర్మాణానికి నిదులు మంజూరైయ్యాయని అన్నరు. అదేవిధంగా గుంజపడుగు గ్రామంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ. 23కోట్లు మంజూరైయాయ్యని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లిలోని ప్రధాన ఆసుపత్రిని వందపడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయటం జరిగిందన్నారు. రామగిరి ఖిల్లాను టూరిజం అబివృద్ధి కోసం రూ.5కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు ఇతర అబివృద్ధి పనులకు వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు ఒక్క రోజు రూ.1,024కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేశారని అయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయటానికి అవసరమైన నిదులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట ఆయకట్టు చివరిభూములకు సాగునీరు అందించటానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గమునకు ఉమ్మడి జిల్లాకు ఏలాంటి ఉపయోగం లేదని అన్న విధాలుగా ఈప్రాంత ప్రజలు నష్టపోయారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ఈ ప్రాంత రైతలకు సాగునీరు అందించటానికి పోతారం, రామగుండం, పాలకుర్తి వద్ద లిఫ్టలు ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సుముకంగా ఉందని త్వరలో దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన అన్నారు. అడిగిన వెంటనే పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ సహచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో యువ వికాసానికి బాటలు





మొదటి పేజి తురువాయి..

యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్ద కల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90లక్షలతో చేపట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణంలో సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ, డిఈఈటి, టాస్క్, ఎన్ఎస్ఐసి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సిఎం పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో యువతకు నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ కిమ్స్ ఆసుపత్రి, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సెల్, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్, ఆర్‌బిందు ఫార్మా, బ్లూపీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన డిఈఈటి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ)ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ వికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014లో తెలంగాణ ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు పాలించిన కెసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కెసిఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్ఆర్ఎస్‌పి నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. జిల్లాకు మంత్రిగా శ్రీధర్‌బాబు, పెద్దపల్లికి ఎమ్మెల్యేగా విజయ రమణా రావు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, రోడ్లు భవనాల శాఖ, సాగునీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకులు ఇచ్చిన నివేదిక పరిశీలించి, సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేకపోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపల్లి జిల్లాలో ఉన్నారని, 95శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55వేల 143 ఉద్యోగాలు భర్తీ చేశామని, హోం, విద్యా, వైద్య, గ్రూప్స్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు, దేశ ప్రధానిగా 11 ఏళ్లు పని చేశారని, ఏ సంవత్సరమైనా గుజరాత్‌లో 50వేల ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లక్షా 2వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం, నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, కాళేశ్వరం ఎలా ఉందో కెసిఆర్ చూడాలని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు చరిత్రలో ఎన్నడూ లేనంతా ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66లక్షల ఎకరాల్లో 1.53కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి, రికార్డు సృష్టించామని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజకు మద్ధతు ధరతోపాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25లక్షల 35వేల మంది రైతు కుటుంబాలకు 21వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రానికి ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి మాత్రమేనని అన్నారు. స్వయం సహాయ సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వర్లును చేస్తామని అన్నారు. ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ప్రతి పేద వాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు లేవో పరిశీలించి, మంజూరు చేస్తామని, శాతావాహన యూనివర్శిటీకి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నామని, 40శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10లక్షల మంది ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్లు ఖర్చు పెట్టామని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, అప్పుడు ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు. గతంలో వరంగల్, రామగుండం, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానశ్రయాలు తేలేదని, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. 95శాతం కులగణన పూర్తి చేసుకున్నామని, కెసిఆర్ ఎందుకు కుల గణనలోపాల్గొనడం లేదో బిసి సంఘాలు ప్రశ్నించాలని అన్నారు. సిద్ధిపేట జిల్లాలో కోకోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించామని, భవిష్యత్‌లో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్మాతని చెప్పారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ఉన్నత

# భారీ బందోబస్తు నడుమ యువ వికాసం సభ

- పెద్దపల్లిలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతం - ఊపిరి పీల్చుకున్న పోలీసు యంత్రాంగం



**పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త:** ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్ద కల్వల లక్ష మందితో జరిగిన యువ వికాసం భారీ బహిరంగ సభకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసులు గట్టి బందోబస్తు కల్పించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతంగా ముగిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకోనున్న సందర్భంగా ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం పేరిట పెద్దపల్లి పెద్ద కల్వలలో లక్ష మందితో భారీ బహిరంగ సభ బుధవారం జరిగింది. ఈ సభకు ముందుగానే రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు. 2వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. 7గురు ఎస్పీలు, 3గురు అదనపు ఎస్పీలు, 15 మంది డీఎస్పీలు, ఏసీపీలు, 48 మంది సిఐలు, 121 మంది ఎస్ఐలు, 15 మంది మహిళా ఎస్ఐలు, 316 మంది ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, 846 మంది పిసిలు, 384 మంది హోంగార్డులు, 70 మంది క్యూఆర్‌టిలు, 10 మంది స్పెషల్ పార్టీ పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూశారు. కలెక్టరేట్‌లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిలాఫలకాల ప్రారంభోత్సవాల, రూఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, అక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టార్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందుగానే చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగియడంతో రామగుండం కమిషనరేట్ పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

# మాతాశిశు ఆసుపత్రిలో జిఎన్ఎమ్ మృతి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోనీ మాతాశిశు ఆసుపత్రిలో చెరుకు సమ్మక్క(సమత) జిఎన్ఎమ్ గా విధులు నిర్వర్తిస్తూ,మంగళవారం రాత్రి డ్యూటీలో ఉండగానే మృతి చెందిందనీ కుటుంబ సభ్యులు తెలిపారు..కుటుంబ సభ్యుల కథనం మేరకు మంగళవారం రాత్రి డ్యూటీకి వెళ్లిందని,బుధవారం తెల్లారుజామున చనిపోయినట్లుగా హాస్పిటల్ సిబ్బంది సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. మాతాశిశు హాస్పిటల్ లో రాత్రివేళలో విధులు నిర్వర్తిస్తుండగానే మరణించడం పట్ల కుటుంబ సభ్యులకు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు. ఘటనపై కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం....

# రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుంది

మొదటి పేజి తురువాయి..

అందులో భాగంగానే కరీంనగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశానని చెప్పారు.. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా సమృద్ధిగా వర్గాలు పడి తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలన్నారు.. ఉపాధి అవకాశాలు మెరుగుపడి, టూరిజం , పరిశ్రమలు , వ్యాపార వాణిజ్య వర్గాల్లో ముల కారణమైన వ్యవసాయం అభివృద్ధి జరగాలని పూజలు నిర్వహిస్తున్నానీ తెలిపారు.. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియంతృత్వం నుండి ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందన్నారు . ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వాన్ని గాడిన పెడుతూ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇస్తూ, దేశంలోనే 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం చేయని విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు..గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ముఖ్యంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500లకే గ్యాస్ కుల,మతం అనే తేడా లేకుండా అందిస్తున్నామని తెలిపారు... ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. చదువుకొని హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు 13 సంవత్సరాలుగా పెరగని డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. పారిశ్రామిక వృద్ధి చెందుతూ అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నమని చెప్పారు. జీవన ప్రమాణాలు పెంచుతున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వచనం ఉండాలన్నారు.. కరీంనగర్ పట్టణంలో చారిత్రాత్మక వెంకటేశ్వర స్వామి వద్ద పూజలు చేశానని మరోసారి స్పష్టం చేశారు.. అందరి ఆకాంక్ష సంవత్సర కాలంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి పరిపాలన కొనసాగిస్తూ భవిష్యత్తులో ఏ సమస్యలు లేకుండా ప్రజారంజక పాలనందించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానీ అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లి వార సంత ప్రజలకు తప్పని "చింత"

**- ఆదాయం ఘనం,సౌకర్యాలు శూన్యం**

**- ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ ముప్పు**

ఎండపల్లి, ప్రభాతవార్త:





ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతి పెద్ద సంతల్లో ఒకటిగా మండలంలోని రాజారాంపల్లి పశు వార సంతకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ప్రతి మంగళ వారం మూడు జిల్లాల నుండి వ్యాపారులు ప్రజలు,వివిధ మండలాల నుంచి పశు విక్రయాలు వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు,ఫలసాయాన్ని విక్రయించేందుకు ఈ సంతకే వస్తుంటారు. అలాగే ఆయా మండలాల నుంచి చిరు వ్యాపారులు,వినియోగ దారులు ఈ సంతకే వస్తారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే సంత పాత గూడూరు వెళ్ళే మార్గం, కరీంనగర్ రాయపట్నం రహదారి పై జరుగుతుంది.జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున వాహనాలు తరలువస్తాయి.ఈ వార సంత లో పెద్ద ఎత్తున పశు విక్రయాలు జరుగు తుంటాయి. ఆదాయం ఘనంగా ఉన్నా కనీస సౌకర్యాలు కల్పించడం లో గుత్తేదారులు విఫలం అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలకు మంచి నీటి సదుపాయం, మూత్ర శాలల నిర్మాణాలు వ్యాపారులకు శాశ్వత షెడ్లు, మరుగు దొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పార్కింగ్ సౌకర్యం లేక తరచూ ట్రాఫిక్ సమస్య లు ఎదురవు తున్నాయి. చిరు వ్యాపారులు చిన్న చిన్న కవర్లు వేసుకొని తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకుం టున్నారు. అన్ని రకాల వస్తువులతో పాటు కూర గాయలు కూడా లభిస్తాయి. నిల్వ చేసుకోవడానికి సదు పాయం లేక సంతలో విక్రయించగా మిగిలిన సరకును తిరిగి తీసుకువెళ్లడానికి వ్యాపారులు, ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సంత నిర్ణీత స్థలంలో కాకుండా రోడ్డుపై కూడా దుకాణాలను ఏర్పాటు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవు తోంది.ఆదాయం లక్షల్లో వసూలు చేస్తున్న గుత్తేదారులు పంచాయతీ అధికారులు కనీస వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. షెడ్లు లేకపోవడంతో వర్షాలు కురిసినప్పుడు ఇబ్బందులు పడుతున్నామని, అలాగే సంత ప్రాంగణంలో వర్షం వస్తే బురద మయంగా మారడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని విమర్శలు వెలు వెత్తుతున్నాయి.వార సంత లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగిస్తుండడం తో మూగ జీవాలు ప్లాస్టిక్ తిని మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గుత్తే దారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బీర్పూర్ మండలంలో పి.హెచ్.సి నిర్మాణం ఎప్పుడు....?

**-ప్రకటనలకే పరిమితం కానీ ప్రారంభం కానీ నిర్మాణ పనులు అధికారుల నిర్లక్ష్యమా.. మరేదైనా కారణమా..?**

**-త్వరగా పి.హెచ్.సి నిర్మాణం చేయాలని కోరుతున్న బీర్పూర్ మండల ప్రజలు**

ప్రభాత వార్త బీర్పూర్ డిసెంబర్ 4:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నూతన మండలం గా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు సరైన వసతులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ బీర్పూర్ మండల ప్రజలు పేర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు.బీర్పూర్ మండలం నూతన మండల కేంద్రంగా ఏర్పడిన తర్వాత మండల వాసులకు వైద్య సేవలు అందడం లేదని మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) ఏర్పాటు చేస్తే తమకు వైద్య సేవలు అందుతాయని ఇంతవరకు మండలంలో పి హెచ్ సి నిర్మాణ ప్రక్రియ ముందుకు సాగకపోవడానికి అధికారుల నిర్లక్ష్యమా లేక మరేదైనా కారణమా అని మండల ప్రజలు చర్చించుకుంటు పి.హెచ్.సి ఏర్పాటు కొరకు ఎదురుచూస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలైనా ఇంతవరకు పి.హెచ్.సి ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మండలంలో నూతన గ్రామపం చాయతీలను కలుపుకొని 17 గ్రామ పంచాయతీలు... బీర్పూర్ మండలంలో మొత్తం నూతనంగా ఏర్పడిన గ్రామా పంచాయతీ లనులను కలుపుకొని 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్నాయి. ప్రస్తుతం బీర్పూర్, తుంగూర్ కొల్వాయి తాళ్ల ధర్మారం మంగేళ గ్రామలోలో సబ్ సెంటర్ లు ఉండగా, తాళ్ల ధర్మారం, కొళ్వాయి,తుంగూరు గ్రామాలలో పల్లె దావకానాలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి. మండలంలో మొత్తం పదిమంది ఏ.ఎన్.ఎం లు 3 గురు ఎం.ఎల్.హెచ్.పి లు పనిచేస్తున్నారు. 25 వేల నుండి 30 వేల వరకు ఉన్న జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ నిబంధన. కానీ బీర్పూర్ మండల జనాభా 30వేలు దాటిన ఇంతవరకు పి.హెచ్.సి నిర్మాణ ఏర్పాట్లు జరగటం లేదు. సబ్ సెంటర్లకు కూడా లేని శాశ్వత భవనాలు.. .బీర్పూర్ మండలంలో ఐదు చోట్ల సబ్ సెంటర్లు మూడు చోట్ల పల్లె దవఖానాలు ఏర్పాటు చేయగా ఒక బీర్పూర్ లో తప్ప అన్నిచోట్ల అద్దె రూమ్ లలో,తాత్కాలిక భవనాలలో సబ్ సెంటర్ లను నిర్వహిస్తున్నారు. కొలువై గ్రామంలో సబ్ సెంటర్ కు ఇటీవల భూమి పూజ చేయగా, తుంగూరు, తాళ్ల ధర్మారం గ్రామంలో కిరాయి భవనంలో చాలా ఇక్కట్ల నడుమ పల్లె దావకానల ను ఎం.ఎల్.హెచ్ పి.లు నిర్వహిస్తున్నారు. జిల్లాకు మూడు పీ.హెచ్.సీ లు మంజూరు... జిల్లాలో నూతనంగా ఏర్పడిన మండలాల్లో మూడు ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో బీర్పూర్, బుగ్గారం,ఎండపల్లి మండలాలు ఉన్నాయి. బీర్పూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థల సేకరణ.. బీర్పూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని మోతీ నగర్ శివారులో స్థలాన్ని సేకరించి చాలా రోజుల క్రితమే ప్రభుత్వానికి పంపించారు. స్థల సేకరణ జరిగి ఇప్పటికీ చాలా రోజులు గడుస్తున్నా ఇంతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన నిర్మాణ ఏర్పాట్లు గాని నిర్మాణ ప్రక్రియ గాని ప్రారంభించకపోవడం శోచనీయమని బీర్పూర్ మండల ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడం వలన ఎన్నో ఏండ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే దూరప్రాంతాలైన ధర్మపురి, సారంగాపూర్ వరకు వెళ్లేసరికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణం తొందరగా ప్రారంభించి మండలంలో అందుబాటులో ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ ఆరోగ్యపరంగా చాలా గొప్ప సహాయం చేసిన వారవుతారని వీలైనంత తొందరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లి పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీర్పూర్ మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నిక

**యూత్ కాంగ్రెసు జిల్లా అధ్యక్షులుగా బీరం రాజేష్**

**జగిత్యాల టౌన్ యూత్ కాంగ్రెసు అధ్యక్షులుగా పరీక్షిత్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్, జగిత్యాల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ యూత్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్‌రెడ్డిలు ఘన విజయం సాధిం చారు. వీరితో పాటుగా జిల్లా వ్యాప్తంగా యూత్ కమిటీల్లో ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు, సెక్రట రీలుగా గెలుపొందారు. జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జగిత్యాలకు చెందిన బీరం రాజేష్ గెలు పొందారు.రాష్ట్ర యూత్ కాంగ్రెసు ప్రధా న కార్యదర్శిగా తాటిపర్తి వినూత్న రెడ్డి భారీ మెజారితో గెలు పొంది రికార్డ్ సృష్టించారు. జగిత్యాల పట్టణానికి చెందిన యువ నాయకులు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులుగా తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికలు జరుగగా నేడు ప్రకటించిన ఫలితాల్లో పెద్ద మెజారిటీతో విజయం సాధించారు. మూడు నెలల క్రితం యూత్ కాంగ్రెసు సభ్యత్వం ఉన్న నాయకులతో ఆన్లైన్ ఎన్నికలు నెల రోజులపాటు నిర్వహించారు.ఈ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరుగగా రాష్ట్రం నుండి జిల్లా, పట్టణ, మండల ,అసెంబ్లీ నియోజ కవర్గాల వరకు అన్ని పదవులకు ప్యానల్ ఏర్పాటు చేసుకుని ఆన్లైన్ ఓటింగ్ నిర్వహించారు.ఫలితాలు ఎప్పుడెప్పుడా అనినాయకులు ఎదిరిచూస్తుండగా ఎట్టకేలకు బుధవారం యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. విజేతలను కాంగ్రెసు నాయకులు దేవేందర్ రెడ్డి, తాటిపర్తి రామచంద్రారెడ్డి, బాల కృష్ణరెడ్డి, చంద్రకృష్ణారెడ్డి, జగిత్యాల జిల్లా స ర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చిట్ల అంజన్న, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నం మదూకర్ రెడ్డి, పుప్పాల అశోక్, గాజుల రాజేందర్, నక్క జీవన్,రేపల్లె హరికృష్ణ, తోట నరేష్ తదితరులు అభినందించారు.








## కల్లెడ వాసి బైండోవర్ ఉల్లంఘన లక్ష జరిమానా

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడ లో గతంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా అతనుమళ్లీ నాటు సారా అమ్ముతూ బైండోవర్ ను అతిక్రమించాడు దీనితో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరుపరిచారు అతనికి 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానా విధించడం తో బుధవారం రోజున ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి బ్యాంకులో చెల్లించి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్ కు అందించడం జరిగింది ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం కలిగి ఉండటం అమ్మడం రవాణా చెయ్యడం నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## భూమి పట్టా చేస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో భూమి పట్టా చేస్తానని చెప్పి పలుమార్లు డబ్బులు వసూలు చేసిన రుద్రంగి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ తిరుపతి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వరు బుధవారం ప్రకటనలో తెలిపారు. సీఐ వెంకటేశ్వరు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన శీలం పద్మ, శీలం హనుమక్కల ఇరువురి మధ్యన వారసత్వంగా వచ్చిన భూమి వివాదంలో ఉండగా మధ్యలో పెద్ద మనిషి తనంగా గుగ్గిళ్ళ తిరుపతి శీలం పద్మను ల క్షరూపాయల ఇస్తేనే నీ పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేపిస్తానని, లేదంటే భూమి నీకు రాకుండా చేస్తానని బెదిరించగా శీలం పద్మ పిర్యాదు మేరకు గుగ్గిళ్ళ తిరుపతిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైన మధ్యవర్తిత్వం లేదా పెద్ద మనిషిగా వ్యవహరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గుగ్గిళ్ళ తిరుపతి బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని సర్కిల్ కార్యాలయంలో గాని నేరుగా సంప్రదించాలని కోరారు.

## చోరి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలో ఇటీవల జరిగిన మూడు చోరి కేసులో ముగ్గురు దొంగలను బుధవారం అరెస్టు చేసి,చోరి సొత్తు స్వాధీనం చేసి రిమాండ్ కు తరలించి నట్లు మెట్ పల్లి సి ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.సి ఐ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. గత నెల 16 న మల్లాపూర్ మండల కేంద్రంలో రెండు షాపులలో చోరీకి పాల్పడి సుమారు 34 తులాల వెండి దొంగిలించగా.. ఈ నెల 1 వ తేదీన మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బుక్కరాజ్నేశ ఇంట్లో చోరీకి పాల్పడి రూ.10 ఎత్తుకెళ్లారని, ముత్యంపేట గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో ఉన్న హార్వెస్టర్ యొక్క రూ.30 వేల పనిముట్లన దొంగిలించుకొని పారిపోయిన కేసులలో అట్టి దొంగల గురించి మండలంలో ముత్యంపేట శివారులో మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ వాహనములు తనిఖీ చేస్తుండగా.. ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు రాగ.. వారిని తనిఖీ చేయగా ఒకరి వద్ద సంచిలో హార్వెస్టర్ కు సంబంధించిన పనిముట్లు, రెండవ వ్యక్తి వద్ద రూ. 7 వేల రూపాయలు నగదు ఉండగా ,మూడో వ్యక్తి వద్ద వెండి పట్టగొలుసులు జత రూ. 3 వేల నగదు ఉండగా వారిని విచారించగా.. గండ్ల మైపాల్, ఎర్రాల సాయికుమార్, కర్రోళ్ల రాకేష్ ముత్యంపేట కు చెందిన వారిగా గుర్తించి, అట్టి సొత్తు చోరి చేసిందని ఒప్పుకోగా.. ద్విచక్రవాహనం తో పాటు చోరి సొత్తును స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రిని విమర్శించడం సిగ్గుచేటు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కోరుట్ల నియోజకవర్గంలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదికపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసమర్ధ ఎమ్మెల్యే సంజయ్ అబద్దాలు చెప్పడానికి సిగ్గు అనిపించడం లేదా అని తెలంగాణ రాష్ట్రంలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు 400 కోట్ల రూపాయలు అందజేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఈ ఒక్క సంవత్సరంలోనే 830 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ ఎఫ్ రూపంలో అందజేసిందనిఅన్నారు. విద్య కోసం గతంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిన దానికంటే పదింతల డబ్బు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే ఖర్చు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ విషయం స్పష్టం చేశారని, అప్పుడు అదే వేదికపై ఉన్న కల్వకుంట్ల సంజయ్ ఈ విషయం మర్చిపోయావన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి మతిమరుపు ఎక్కువని ముందు ఈ మతిమరుపుకి వైద్యం చేయించుకోమని జువ్వాడి కృష్ణారావు సూచించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ 2009 నుండి ని తండ్రి కోరుట్ల శాసనసభ్యులుగా ఉన్న ఆ తర్వాత నీవు ఎమ్మెల్యే వై ఇప్పటివరకు ప్రజలకు ఏం చేశారు చెప్పకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం ను విమర్శించడమే పనిగా పెట్టుకుని అబద్దాలతో అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. పశు వైద్య కళాశాల స్థాపించి ఉమ్మడి రాష్ట్రంలోని ఎందరో విద్యార్థులకు విద్యనందించే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రత్నాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిందని అందుకు నిదర్శనమే శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాలన్నారు. అంతకుముందు కోరుట్లకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తే నీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆ తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను ఇక్కడి నుంచి తరలించుకుని పోయి హైదరాబాదులో పెట్టి ఆస్తులు కూడబెట్టుకున్నారని ఇది మీ తండ్రి కొడుకులు కాదా అని కృష్ణారావు విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలోని ముత్యంపేట గ్రామంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ రంగంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్థాపించిందని సక్రమంగా నడిచి రైతులకు లాభాలు అర్జించి పెడుతున్నటువంటి ఫ్యాక్టరీని మీ స్వార్థం కోసం కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రంలోనే నిజాం షుగర్ ఫ్యాక్టరీలు నడవకుండా చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబాన్నిదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల నెత్తిన భారం వేసిందని ఈ అప్పుకు వడ్డీ రూపంలోనే రోజుకు 200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కల్పించిందన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## సూరమ్మ చెరువు కుడి కాలువ నిర్మాణ భూసేకరణాన్ని బహిష్కరించిన మన్నెగూడెం రైతులు, గౌడ కులస్తులు

**భీమారం, ప్రభాతవార్త;**



కలికోట సూరమ్మ చెరువు కుడికాలువ నిర్మాణం చేయుటకు భూసేకరణ నిమిత్తం వారం రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఇట్టి భూసేకరణ నిమిత్తం బుధవారం రోజున మన్నెగూడెం గ్రామంలో ఎమ్మార్వో గోలి రవి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించటం జరిగింది. ఇట్టి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ రైతులు, గౌడసంఘు సభ్యులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మన్నెగూడెం పరిధిలోని భూ నిర్వాసిత బాధితులందరూ కలిసి ఇట్టి భూసేకరణ నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ భూసేకరణలో పూర్తిగా చిన్న సన్న కారు రైతులు, అలాగే గౌడ కులస్థులందరం ఉన్నామని మా కుటుంబం జీవనాధారం ఈ భూములపై ఆధారపడి ఉందని మా కుటుంబ పోషణ జరగాలంటే ఈ భూములే మాకు ఆధారమని తెలిపారు. గౌడ కుల సభ్యులు మాట్లాడుతూ గత ఆరు ఏడు సంవత్సరాల నుంచి ఈత చెట్లు నాటుకొని వాటిని కంటికి రెప్పలా కాపాడుకోవడంతో ఈ ఏడే కళ్ళు గీతకు వచ్చాయని దీని ద్వారా 140 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నామని కావున ఇట్టి భూమి ఇచ్చుటకు మేము అంగీకారంగా లేమని తెలియపరుస్తూ, గ్రామ సభను బహిష్కరిస్తూ ఏకవాక్య తీర్మానం అధికారులకు అందించారు. బాధితులంతా కలిసి భూ సేకరణ నిలుపుదల చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేయాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిధవారులు రాజారాం, కిరణ్ కుమార్, రైతులు పెడిమల్ల గంగాధర్, కొండ కిషన్, కటకం నరహరి, తిప్పిరెడ్డి రాజారెడ్డి, సుధవేని రాజన్న, పెడిమల్ల గంగాధర్, డిబీ. రవీందర్ రావు, సుధవేని రవి, బొడ్డు బక్కన్న, ఏనుగు సాయిరెడ్డి, సుధవేని నరేష్, తొట్ల మహేష్, బొడ్డు గణేష్,ఎనుగంటి సాయిలు మరియు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సరికెల్లా నరేష్, మ్యాదరి లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్ది మురళి,,జాగిలం భాస్కర్, మర్రిపల్లి జనార్ధన్, అయిలాపూర్ మహేష్,కడకుంట్ల గంగాధర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సైదుగంగాధర్, మహేష్, ఎడ్ల రమేష్, బోయిని నాగరాజు, జోగినిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సేనరెడ్డి జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని జవ్వాడి భవన్లో బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో ఘనంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ శివ సేన రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలపడిందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాస సంజీవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సరికేళ్ల నరేష్, మ్యాదరి లక్ష్మణ్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బన్న రాజేశ్, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, జాగిలం భాస్కర్, మరిపల్లి జనార్ధన్, అయిలాపూర్ మహేష్,కడకుంట్ల గంగాధర్,మండల యూత్ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, మహేష్, ఎడ్ల రమేష్, బోయిని నాగరాజ్ జోగినిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం గారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష విద్యాశాఖ నుండి దివ్యాంగ విద్యార్థులకు అందే సౌకర్యాలు, ఉపకారణాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఫిజియో థెరపి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఫిజియో థెరపి క్యాంపులు నిర్వహిస్తున్నామని, దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. అనంతరం ఆటల, పోటీలలో గెలిచినా దివ్యంగ విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు, సిహెచ్. క్రిష్ణమోహన్ రావు, ఎ. శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల మార్కండేయ వీధి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దామోదర్, స్పెషల్ టీచర్ ఉపేందర్, భవిత రిసోర్స్ పర్సన్స్ భాగ్యలక్ష్మి, స్రవంతి, సాయమ్మ, సి. ఆర్. పి లు పి. గంగాధర్, దేవేందర్, కార్తిక్, సి. సి. ఓ రాజేశ్వర్,శేఖర్ లు పాల్గొన్నారు.

## ఆరట్టు, సుబ్రహ్మణ్య షష్ఠి కరపత్రం ఆవిష్కరణ

**-శాశ్వత అన్నదాన పథకానికి విరాళం**

**కోరుట్ల, ప్రభాతవార్త:**



ప్రతి సంవత్సరం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించే ఆరట్టు, సుబ్రహ్మణ్య షష్ఠి కార్యక్రమాల కరపత్రాలను ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శాశ్వత అన్నదాన పథకంలో చేరిన దాతల పేరు శాశ్వతంగా శిలాఫలకంపై చెక్కించి, అట్టి రూపాయలను యేటా నిర్వహించే పలు ఉత్సవాలలో అన్నప్రసాదానికి వినియోగిస్తామని, దాతలు అధిక సంఖ్యలో చేరాలని భక్తులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , అయ్యప్ప దీక్ష సీనియర్ గురు స్వామి క్యాతం వేంకయ్య లక్ష్మి దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం రోజున కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతీ సహిత శనీశ్వర దేవాలయంలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకంలో 15,116 రూపాయలు చెల్లించి, సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన, సహాయ కార్యదర్శులు తోట రాజు, కాసు క్రాంతి, ఉపాధ్యక్షులు నిమిషకవి నాగరాజు, గౌరవ సలహాదారులు మరి పెల్లి రవి గౌడ్, పడాల గణేష్, మిట్టపెల్లి నరేందర్, జనార్ధన్ లు పాల్గొన్నారు.

# గట్టు మల్లన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం బుధవారం రోజున వెల్దుర్తి గొల్లపల్లె గ్రామంలో గట్టు మల్లన్న దేవుని ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిర్వహించడం జరిగింది ఆలయ నిర్మాణంలో భాగంగా వెల్దుర్తి గొల్లపల్లె వంజారీ పల్లి నర్సింగ పూర్ గ్రామ ప్రజలు దాదాపు 300 మంది గుట్టపై స్వామి వారికి 1 కిలోమీటర్ మేరా శ్రమించి మెట్లు నిర్మాణం చేయడం గ్రామాల మధ్య ప్రజల ఐక్యతకు నిదర్శనం స్ఫూర్తిదాయకమని తెలిపారు గట్టు మల్లన్న స్వామి చాలా మహిమ గల ఆలయం తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పశువుల ఆసుపత్రి కి నిధులు మంజూరయ్యాయని వెల్దుర్తి గొల్లపల్లె కి పల్లె దవాఖానా మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకుంటామని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు బావాజీ పల్లి రోడ్డు నిర్మాణానికి టెండర్ వల్ల కొంత ఆలస్యం జరిగిందన్నారు గొల్ల పల్లె కు 5 లక్షల సీసీ రోడ్డు మంజూరు అవ్వడం జరిగిందన్నారు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ ప్రకాష్ మాజీ ఉప సర్పంచ్ తిరుపతి వెంకటేష్ మాజీ ఎంపీటీసీ శంకర్ సదాశివ రావు నరేందర్ రావు శ్రీనివాస్ రావు శాంతపు రావు వెంకటేష్ శ్రీకాంత్ మహేష్ గౌడ్ విజయ్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## వన్యప్రాణులపై సంరక్షణపై అవగాహన

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి సంరక్షణ పై విస్తృ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులను అటవీ లోకి తీసుకెళ్లి అడవి ఉండే జంతువులు పక్షులు పర్యావరణ రక్షణ కు దోహద పడుతున్నతీరును ఫారెస్ట్ రేంజ్ అధికారి టి భూమేష్ అవగాహన కల్పించారు,ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటే మానవ మనుగడ సాఫీగా ముందుకు సాగుతుంది అని అటవీ రక్షణ కోసం అందరు పాటుపడాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి పద్మ గారు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్. ఎస్ మల్లన్న గారు మరియు బీట్ ఆఫీసర్లు రమణారెడ్డి, సంధ్య, కవిత, రత్నాకర్, పాష తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల, అడవుల సంరక్షణ మనందరి బాధ్యత

**-డిఎఫ్ఓ రవి ప్రసాద్**



జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త: వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం లో భాగంగా జగిత్యాల జిల్లా అటవీ శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన వన్యప్రాణి సంరక్షణ అవగాహనలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ అంతర్గాం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ అంబారీ పేట్ సమీ పంలో గల జగిత్యాల అర్బన్ ఫారెస్ట్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్ గారు పాల్గొని అడవుల యొక్క ప్రాముఖ్యత మరియు వన్యప్రాణుల అవశ్యకత గురించి వివరిస్తూ అడవులు వన్య ప్రాణులు అంతరించినట్లయితే మానవ జీవ మనుగడ ప్రమాదంలో పడుతుంది అంతేకాకుండా కాలుష్యం మరియు అడవుల నరికివేత వల్ల జీవవైవిధ్యం దెబ్బతిని ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరు ఒక ఉద్యమంగా చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జగిత్యాల అటవీ రేంజ్ అధికారి పద్మారావు మరియు డిఆర్ఓ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ శ్రీనివాస్,సాంబయ్య మరియు బీట్ అధికారులు శ్రీనివాస్ ,రవీందర్ నాయక్ తదితరుల తో పాటు ఉపాధ్యాయులు భూపతి రావు, రజనీకర్ రెడ్డి,కోటేశ్వరరావు,సరోజ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసం సదస్సుకు బయలుదేరిన
# రూరల్ అర్బన్ మహిళా సంఘ సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల నుండి పెద్దపల్లిలో బుధవారం రోజున జరిగే సిఎం రేవంత్



రెడ్డి యువ వికాసం కార్యక్రమానికి జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల నుండి మహిళ సంఘాల సభ్యులు సభకు హాజరు అవ్వడానికి బయలుదేరుతున్న బస్సు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ప్రజ పాలనప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు మహిళ సంఘాల వారు హాజరై ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవ్వడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయా శాఖల సమన్వయంతో ఈ సమావేశాలకు మహిళ సంఘాల సభ్యులు వెళ్లడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిడి చరణ్ దాస్ యం.పి.డి.ఓ. రమాదేవి డిపియం వెంకటేష్ మండల ఎపియం వి.గంగాధర్ సి.సి.లు గంగారాం సాగర్,మరియు శ్రీనివాస్ రవీందర్ సమాఖ్య అధ్యక్షురాలు గంగ భవని పోలీసు సిబ్బంది వైద్య శాఖ సిబ్బంది ఆర్.టి.జి. సిబ్బంది,ఆయా గ్రామాల వి.ఓ.ఏ.లు వి.ఓ.సభ్యులు మహిళ సంఘాల సభ్యులు ఉన్నారు.

## పేద యువతి పెళ్ళికి చేయూత

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన తిరుమల లక్ష్మి కీ.శే. రాజం గారి కూతురు అనూష అనే తండ్రి లేని పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, పెళ్లికి కావాల్సిన ముఖ్యమైన వస్తువులు సహాయం వీలైనత డబ్బుల సహాయం బుధవారం అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటు మల్ల లక్ష్మి నారాయణ , ఎర్ర సత్తయ్య , వంగల లక్ష్మీనారాయణ, నలమాస్ రాజశేఖర్, పిప్పరి ఆంజనేయులు , పొన్నం సదాశివ్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ , రమాదేవి , లక్ష్మి , అరుణశ్రీ , నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో డాక్టర్ శివకుమారి ఆధ్వర్యంలో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం నిర్వహించి చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగింది. చిన్నపిల్లలకు అన్ని వ్యాక్సిన్లు సకాలంలో ఇవ్వాలని టీకాలకు సంబంధించి ఎటువంటి నెగ్లిజెన్స్ లేకుండా సరైన సమయంలో ఇవ్వటం వలన పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ పెంచి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎన్ సి డి లో భాగంగా షుగర్, మరియు బీపీ వాళ్లను చెక్ చేసి రోజువారి మెడిసిన్ సక్రమంగా తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుదుస్, హెచ్ ఎస్ కిషోర్ పవర్, ఎం.ఎల్ హెచ్.పి సుష్మ, ఏ ఎన్.ఎం ఇందిరా పాల్గొన్నారు.

## రెండేళ్ళ కిందటి ఆశ కార్యకర్తల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**-సిఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన**

**- కలెక్టరేట్ ముందు ఆశాల నిరసన**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :




డిసెంబర్04 వైద్య శాఖలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు గత రెండేళ్ళ క్రితం లెప్రసి, పల్స్ పోలియోల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,వాటిని చెల్లించిన పిదపనే కొత్త సర్వేలను చేయించాలని సిఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సిఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఆశాలు పెద్ద ఎత్తున చేరుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. కలెక్టరేట్ లోకి వెళ్లి సంబంధిత అధికారి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇద్దామ న్నఆశాలను లోనికి వెళ్ళనీయకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వం మా సమస్యలను తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆశాలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ ఆశాల సర్వే డబ్బుల విషయంలో మా నాయకులు కమిషనర్ కార్యాలయం అధికారులు డబ్బులు విడుదల చేశామని చెబుతు ప్రొసీడింగ్ ఆర్డర్ చూపెట్టారని జిల్లా అధికారులను అడిగితే మాకు రాలేదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆరోపించారు.ప్రొసిండింగ్ ఆర్డర్ ఉంటే డబ్బులు రాలేదని జిల్లా అధికారులు సమాధానం చెబుతున్నారని ప్రభుత్వ అధికారులు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తున్నారని సులోచన మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా మళ్ళీ డిసెంబర్ 2 నుండి మళ్ళీ లెప్రసి సర్వేలు చేయమనడం సమంజసం కాదన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించి పిదపనే కొత్త సర్వేలు చేస్తారని,ప్రభుత్వం ఈ విషయంలో ఆశాలకు న్యాయం చేయాలని ఇందూరి సులోచన కోరారు.అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కి ఆశాలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మమత, సుజాత, లావణ్య,పద్మ, స్వప్న, రజిత, స్వప్న,విజయ, జమున, రూప, యశోద, లక్ష్మీ, అనూష,జ్యోతి, సుశీల, భాగ్య,భాగ్యలక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేభూమి పూజ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 32 వ వార్డులో 10.5 లక్షలతో సిసి రోడ్డు,డ్రైనేజ్ మరియు స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, అనిల్, కౌన్సిలర్ లు కుసరి అనిల్, పిట్ట ధర్మరాజు,పంబాల రాం కుమార్, జుంభర్తి రాజ్ కుమార్,కూతురు రాజేష్, నాయకులు కొలగని సత్యం, కూతురు శేఖర్,గట్టు రాజు, ప్రభాత్ సింగ్ ఠాకూర్,శ్రీరామ్ భిక్షపతి,పవన్ గౌడ్, చిట్ల మనోహర్,ఏనుగుల రాజు,వెంకన్న,కొండ్ర నర్సయ్య, బింగి రాజశేఖర్,మహేష్,కాముని బుచ్చయ్య,సిరికొండ అనిల్,తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణ 32 వ వార్డులో 10.5 లక్షలతో సిసి రోడ్డు,డ్రైనేజ్ మరియు స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ 32 వార్డులో 40 లక్షల పనులు ఇంకా మిగిలి ఉన్నాయి.ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పట్టణం లో కాంట్రాక్టర్ లకు 5 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగింది.జగిత్యాల పట్టణం లో కోట్ల లో అభివృద్ధి పనులకి నిధులు ఖర్చు చేశాం.కండ్లపల్లి,ముప్పాళ్ళ చెరువులో చేపలు వదలడం జరిగింది.రైతులకు ఏక మొత్తంలో 18 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయి. మహిళల కోసం 500 గ్యాస్,గృహాలకు ఉచిత కరెంట్,ఉచిత బస్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.జగిత్యాల పట్టణం నలు వైపులా అభివృద్ధి చేయడానికి తనవంతుగా కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, అనిల్, కౌన్సిలర్ లు కుసరి



అనిల్, పిట్ట ధర్మరాజు, పంబాల రాం కుమార్, జుంభర్తి రాజ్ కుమార్,కూతురు రాజేష్, నాయకులు కొలగని సత్యం, కూతురు శేఖర్,గట్టు రాజు, ప్రభాత్ సింగ్ ఠాకూర్,శ్రీరామ్ భిక్షపతి,పవన్ గౌడ్, చిట్ల మనోహర్,ఎనుగుల రాజు,వెంకన్న,కొండ నర్సయ్య, బింగి రాజశేఖర్,మహేష్,కామిని బుచ్చయ్య,సిరికొండ అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.వి గురుకుల బాట

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ మరియు బిఆర్ఎస్ వి ప్రతినిధులతో కలిసి మంగెల గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలను మరియు చిత్రవేణి గూడెం గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల సందర్శించరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను బి ఆర్ ఎస్ వి గురుకులాల బాట జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జక్కుల వెంకటేష్ , మాజీ ఐపీఎస్ అధికారి మరియు గురుకులాల మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఫోనులో వివరించగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులతో సంభాషించారు. గతంలో జిల్లా ఎస్పీ పనిచేసినప్పుడు ఈ పాఠశాలకు వచ్చానని వారు గుర్తుచేశారు, అప్పటి ఎంపీపీ రమణ గారితో నాడు ఈ పాఠశాల కు వచ్చిన సందర్భాన్ని కొల్ముల రమణ తో పంచుకున్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం వారు అక్కడున్న విద్యార్థినులతో మరియు సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు మరియు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థులు పాఠశాలలో వారి సమస్య లను వివరించారు. పాఠశాల పరిసరాలను మధ్యాహ్న భోజన పరిధిలో పరిశీలించి లోట్ పాట్లను అడిగి తెలుసు కున్నారుసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి పోరాడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల సీనియర్ నాయకులు,మాజీ జెడ్.పి టి.సి కొల్ముల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేశం,గురునాథం మల్లేష్,పోలస వినోద్, రస శంకర్,నారపాక సతీష్, వినోద్, రాజేష్, రామచంద్రం, మల్లేశం, నారపాక రవీందర్, రాజేష్, లింగయ్య , బీ.ఆర్.ఎస్.వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళికి ముప్పు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిళ్లుతుందని వేములకుర్తి అటవీశాఖ బీట్ అదికారి గాండ్ల మధుసుధన్ అన్నారు. మండలంలోని వేముల కుర్తి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యలయం అవరణంలో గ్రామస్తులకు, రైతులకు వన రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు అడవికి వెళ్లె పశువుల, గొర్రెల కావరులు, అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందని, అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు. వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, నాయకులు దేశెట్టీ రాజరెడ్డి, పెంట లింబద్రి, కోటగిరి వెంకటస్వామి, దోనికెన నారయణ, మాలేపు రమేష్, గుడ్ల నాగరాజు, తులి స్వామి, పుప్పాల నాగేష్, ఎడిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త :



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బుదవారం మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ 16వవార్డులో గల అతి పురాతనమైన కోనేరు నీటిని శుద్ధిచేసి క్లీన్ చేయటాన్ని పరిశీలిన్చారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ర్యాలీని ప్రారంభించి చావిడి వద్ద మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించినారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఈరోజు శ్రీ చెన్నకేశవ స్వామి నాథ ఆలయం ప్రక్కన ఉన్న 100 సంవత్సరాల కింద నిర్మించిన అతి పురాతనమైన కోనేరులోని నీటిని శుద్ధి చేసి క్లీన్ చేయడం జరిగిందని ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ర్యాలీ తీసి చావిడి వద్ద మనోహరంగా ఏర్పడి పారిశుద్ధం గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపినారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు , ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ నిజాం, అశోక్ నరేష్ , సోమిడి శివ, అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు మిత్ర ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



రైతు మిత్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కు బుధవారం సన్మానం చేశారు. పట్టణంలోని బోయవాడ రైతు మిత్ర మండలి కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షు లు ధోనికెల నవీన్,ఉపాధ్యక్షులు గాజ నడిపి రాజం, సెక్రటరీ కొట్టాల రవి పలువురు సంఘ సభ్యులు మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కూన గోవర్ధన్ ను శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి,అనిల్ , చిన్న రాజం,నాగుల అంజయ్య, నీలి కుడుక మారుతి. వెంకటి,మారుతి,అంజయ్య,ఓజ్జెలలింబద్రి, ఉజగిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పలువురు ఎన్నిక

### -రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి వినూత్న రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి వినూత్న రెడ్డి జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ 7598 అసెంబ్లీ అధ్యక్షుడు నల్ల స్వామి రెడ్డి 3085 మండలం అధ్యక్షుడు బండారి మధు 792 జిల్లా జనరల్ సెక్రెటరీ పుణుగోటి భానుతేజ రావు , కాటిపెల్లి రాజా శేకర్ రెడ్డి సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఆజాది హరీష్ బీర్పూర్ మండల అధ్యక్షుడు కాసరపు అఖిల్ రాయికల్ మండల అధ్యక్షుడు ఎలేటి జలంధర్ రెడ్డి జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి

## సైబర్ మోసాలు, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు,మాదక ద్రవ్యాలు,ట్రాఫిక్ నియమాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, తమ తల్లిదండ్రులకు, బంధువులకు వివరించాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్ అన్నారు.ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీటీం కళాబృందం వారిచే బుధవారం మండలం లోని చిల్వకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్,రోడ్డు ప్రమాదాలు,మహిళల రక్షణ, నూతన చట్టాల గురించి కళాబృందం వారిచే చక్కటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినిలు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు గుర్తుతెలియని వ్యక్తులకు తెలుపవద్దని మహిళలు,విద్యార్థినిలు వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని,మొబైల్ యాప్ లో వచ్చేటువంటి ఎపికే లింకులను క్లిక్ చేయొద్దు అని తెలిపారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని, అతివేగంతో ప్రయాణించవద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించొద్దని అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీబాయి,పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు , షీ టీమ్, కళాబృందం సభ్యులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీజీవో జిల్లా నూతన కమిటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నూతనంగా ఎన్నికైన గెజిటెడ్ జగిత్యాల సభ్యులందరూ జగిత్యాల జాయింట్ కలెక్టర్ గౌతమ్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు అసోసియేట్ అధ్యక్షులు అరిగెల అశోక్ ఉపాధ్యక్షులు విజయేందర్ కిరణ్ కుమార్ లావణ్య కోశాధికారి గణేష్ సభ్యులు రచన తదితరులు పాల్గొన్నారు






# గురుకులాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించాలి

### -బిఆర్ఎస్ నాయకులు రవి గౌడ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



గురుకులాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు రవి గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు రవి గౌడ్ మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని అన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు . సంవత్సర కాలంలో 53 మంది విద్యార్థులు మరణించడం జరిగింది అన్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు గురుకులాల బాట పేరుతో హాస్టల్ లో సమస్యలు తెలుసుకోవడానికి వెళ్తే మమ్మల్ని సంఘ విద్రోహ శక్తులుగా అడ్డుకొని అరెస్టు చేయడం దారుణం అన్నారు. 1500 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉండదన్నారు గురుకులాల్లో నాణ్యమైన ఆహారం పెట్టడం పైన, సౌకర్యాలు కల్పించడం పైన పెడితే గురుకులాలు బాగుపడతాయి అన్నారు. నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి ఫుడ్ పాయిజన్ ఘటనలో మరో విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి గారికి కనువిప్పు కలిగి విద్యాశాఖ మంత్రి నీ నియమించాలన్నారు. సంఘటనలకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని. వారిని విధుల నుండి తొలగించాలనారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్. నాయకులు ముగ్దం అనిల్ . ముడం సాయి. సామల శ్రీకాంత్ దేవరాజు. అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# అశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమ్మె టెంట్ల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత సంవత్సరకాలంగా సమస్యలు పరిష్కరిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణమని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే డిమాండ్ లు పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సమ్మెకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు .ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు నిర్ణయించాలని , పిఎఫ్ , ఈఎస్ఐ , ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు .ఆశాలకు రావలసిన కరోనా రిస్క్ అలవెన్స్ , పిఆర్సి , లెప్రసీ , పల్స్ పోలియో , ఎలక్షన్ డ్యూటీలు మరియు ఇతర సర్వేల పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు . ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని అన్ని శిబిది నుండి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాధవేణి మంజుల సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , మహిళా సంఘా జిల్లా అధ్యక్షులు సూరం పద్మ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్ ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

## సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్దపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే యువ వికాస్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య తో పాటు వివిధ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లిలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపుమేరకు ఓదెల మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయలుదేరుతున్నట్లు వారు తెలిపారు

## పెద్దపల్లి కి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :

పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న యువ వికాస్ విజయోత్సవ సభకు బుధవారంమండలం లోని ఆయా గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## బిఆర్ఎస్ బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలములో బి ఆర్ ఎస్, బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోత్కపల్లి పోలీసులు బుధవారం పెద్దపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోత్క పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రతిపక్ష నాయకులను ఇలా అక్రమ అరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లలో ఉద్యోగాలు సాధించిన ఉద్యోగస్తులకు పెద్దపల్లి లో యువగళం అని కార్యక్రమం పెట్టి నియామక పత్రాలు ఇస్తూ యువతను మోసం చేయడానికి పెద్దపల్లి కి వస్తున్నారని ప్రతిపక్ష నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐ రెడ్డి వెంకటరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కనకి రెడ్డి సతీష్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కార్నెగుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు శనిగరపు రమేష్, రూపిరెడ్డి ఆదిరెడ్డి,ఏరవెల్లి అనిల్ రావు, సిరిశెట్టి వీరస్వామి, మేడుదుల రాజు పాల్గొన్నారు



## సత్తా చాటిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



3న టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు పెద్దపల్లిలోని అరబింద పాఠశాలలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత 6వ అధ్యాయ శ్లోక కంఠస్థ దారణ జిల్లా స్థాయి పోటీల్లో యైటింక్లయిన్‌కాలనీకి చెందిన శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు వి.సహస్ర, కె.తేజశ్విని, ఎ.హారిక, ఎ.నవతేజ, పి.అశ్విత్, డి.అద్వైత్ చంద్ర, ఎ.అశ్విత్, బి.సాహిత్, టి.అశ్విత్ జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ జి.లక్ష్మణ్ కుమార్ బుధవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.మానస, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కుల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ,
ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధి లోని జిడికె 7 ఎల్ఇపిలో ప్రమాదవశాత్తు మరణించి ఉద్యోగి టి.సత్యనారాయణ కుటుంబానికి స్పెషల్ ఎక్స్ గ్రేషియా 15లక్షలు, ఎక్స్ గ్రేషియా 90వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య ఆదేశాల మేరకు డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార సూచనలతో అధికారులు మృతుని భార్య టి.అరుణకు బుధవారం ఎక్స్ గ్రేషియా చెక్కులను యూనియన్ ప్రతినిధుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం శ్యాం ప్రసాద్, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, యూనియన్ నాయకులు శ్యాంసన్ తదితరులున్నారు.

## సీఎం కప్ పోటీల నిర్వహణపై సమీక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సీఎం కప్ పోటీల నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శుల తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అనుముల రాజేందర్ ఆధ్వర్యంలో గంభీ రావుపేట మండల పరిషత్ కార్యాల యంలో మండల స్థాయి పంచా యతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీ స్థాయిలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఎం కప్ పోటీలలో ఖో ఖో, కబడ్డీ, వాలీ బాల్మరియూ అథ్లెటిక్స్ పై పోటీలు నిర్వహించడము జరుగుతుందని వివరించారు. పోటీలలో పాల్గొనే వారు ఆరవ తేది లోపు ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే పోటీలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఆసక్తిగలవారు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడులతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలపై ప్రజాపాలన కళాయాత్ర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర బుధవారం సిరిసిల్ల పట్టణం గోపాల్ నగర్, బద్దం ఎల్లరెడ్డి నగర్, శాంతి నగర్ పట్టణం లో కళా ప్రదర్శన నిర్వహించారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది అన్నారు. గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది అన్నారు. రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్షరాములు, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, పట్టణ ప్రజలు మహిళా సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నాస్ పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశవ్యాప్తంగా నిర్వహించబడిన ఫరక్ 20 24 లో భాగంగా జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రీయ సర్వేక్షన్ పరఖ్ ఆధ్వర్యంలో జిల్లాలో సెలెక్ట్ చేయబడిన 89 పాఠశాలల్లో 3,6 మరియు 9వ తరగతి సంబందించిన విద్యార్థులకు సర్వే నిర్వహించారు. ఈ పరక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ సర్వే లో మొత్తం 89 పాఠ శాల లో 2033విద్యార్థులు, 302 ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీనిలో విద్యార్థులకు ఓఎంఆర్ ద్వారా ప్యూపిల్స్ క్వశ్చనియర్ తో,అదే విధంగా ఉపాధ్యాయులకు టీచర్స్ క్వశ్చనియర్ లతో మరియు ప్రధానోపాధ్యాయులకు స్కూల్ క్వశ్చనియర్ తో ఓఎంఆర్ ఆప్షన్స్ ద్వారా 131 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ 89 మంది అబ్జర్వర్ల ఆధ్వర్యంలో ఈ సర్వేను విజయవంతంగా నిర్వహించారు .ఈ సర్వే విజయ వంతంగ ముగిసినట్లు జిల్లా విద్యాధికారి కే రాము గారు ప్రకటించారు. దీనిలో డి సి ఇ బి సెక్రటరీ మురళీ మోహన చారి, జిల్లా సెక్టోరల్ అధికారులు సత్యనారాయణ,రాజేశ్ ఎ పి ఒ వెంకట రమణ లు ఉన్నారు.

# 38వ సారి అయ్యప్ప మాల ధరించిన అఖండ దీక్ష పరులు సిరిమల్లె

### దీక్షలు స్వీకరించిన 618మంది అయ్యప్ప స్వాములు



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతుంది. 1985లో కేరళ రాష్ట్రంలోని పట్టంతిట్ట జిల్లా, శబరిమలై కొండల్లో పర్శురాముడు ప్రతిష్టించిన అకిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి అక్కడ అందుకుంటున్న పూజలు, అక్కడి దీక్షలను ఇక్కడ ఆ రోజుల్లో జమ్మికుంట ప్రాంతానికి పరిచయం చేసిన ఆఖండ దీక్ష పరులు, జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి బుధవారం 38వ సారి, ఆలయ ప్రధాన తంత్రి గుడవర్తి శ్రీనివాసశర్మ చేతుల మీదుగా అయ్యప్ప మాల దీక్ష స్వీకరించారు. 1985వ సంవత్సరంలో వరంగల్‌కు చెందిన నర్సింహమూర్తి గురుస్వామి చేతుల మీదుగా, ఆనాడు కన్నె స్వామిగా అయ్యప్ప దీక్ష స్వీకరించిన జయేందర్ గురుస్వామి, నాటి నుండి నేటి వరకు వేలాది మంది స్వాములకు అయ్యప్ప దీక్ష విధానంపై గీతోపదేశం చేస్తూ, అధ్యాత్మికంగా వారి జీవితాలలో ఎన్నో మార్పులు తెస్తూ, మానవజీవితంలో మానవాళి మనుగడకు, తృప్తి, సంతృప్తి, అధ్యాత్మిక మహాతృప్తి అనుభవించి తీరాలంటే, భగవంతుడికి చెందిన మండల కాలం రోజుల పాటు అయ్యప్ప స్వామి దీక్షలు, ఆంజనేయస్వామి దీక్షలు, అమ్మ కనకదుర్గ దీక్షలు, శ్రీమన్నారనుయుని దీక్షలు ఏ దీక్షలు స్వీకరించిన తాను తన చుట్టు ఉన్న ప్రకృతిని కాపాడుతూ, సృష్టిలో అందరు బాగుండాలి.. వారందరిలో నేను, నా కుటుంబం ఉండాలి అన్న సంకల్పబలంతో ఎవరేతై ముందుకు సాగుతారో.. ఆ భగవంతుడి ఆశీస్సులు సర్వకాల, సర్వ వ్యవస్థల యందు మనపై ఉంటాయని, జయేందర్ గురుస్వామి ఇప్పటికే సుమారు 4వేల మంది పైగా అయ్యప్ప స్వాములకు ఉపదేశం చేసి, వారిని దీక్షలు తీసుకునే విధంగా ప్రోత్సాహించిన సిరిమల్లె జయేందర్ గురుస్వామికి, కరీంనగర్ జిల్లా నుండి అఖండ దీక్ష పరులలో ఒకరైన సిరిమల్లె జయేందర్ గురుస్వామికి శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ పూజరులతో , అత్యంత సన్నిహిత సంబందాలు కల్గి ఉన్నారు. అయ్యప్ప పాదదాసుడిగా తెలంగాణలో పిలువబడుతున్న, అయ్యప్ప స్వామి ఆలయాల నిర్మాణాలకు ప్రధాన కర్త అయిన బ్రహ్మశ్రీ చంద్రమౌళి గురుస్వామి తనయుడు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో, ప్రతియేట 365 రోజులలో 100కు పైగా మహాపడిపూజలు వెంకటేష్ శర్మ చేతుల మీదుగా జరుగుతుంటాయి. వెంకటేష్ శర్మకు నమ్మిన బంటుగా కొనసాగుతున్న సిరిమల్లె జయేందర్ గురుస్వామి జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం గత 26 సంవత్సరాలుగా, జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య దీప, దూప, నైవేద్యాలతో ఆలయం అపరశబరిమలైగా విరాజిల్లుతుంది. గడచిన 15రోజుల సమయంలో జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలంయలో 618 మంది అయ్యప్ప స్వాములు దీక్షలు స్వీకరించారు. ఈ ఆలయంలో ప్రతియేట నవంబర్ 16వ తేది మండల పూజల మహోత్సవాలతో పాటు జనవరి 10వ తారీఖు వరకు ప్రతియేట మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్ గురుస్వామి, చిన్ని వెంకట్‌రెడ్డి గురుస్వామి, దామోదర్ గురుస్వామి, జగదీశ్వర్ గురుస్వామి, మురళి గురుస్వామి, అశోక్ గురుస్వామి, సదానందం గురుస్వామి, ప్రతాప్‌రెడ్డి గురుస్వామి, దండె ఎల్లారెడ్డి గురుస్వామిలతో పాటు వందలాది మంది గురుస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిఎం సభకు తరలివెళ్లిన.. హుజురాబాద్ తమ్ముళ్లు



### 5 మండలాల నుండి వేలాదిగా తరలింపు



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యడాది పాలన పూర్తయిన సందర్భంగా, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ విజయోత్సవ సభ బుధవారం ఏర్పాటు చేయడంతో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిదిలోని 108 గ్రామాల నుండి బస్సుల్లో, ఇతర వాహనాల్లో పెద్ద సంఖ్యలో వేలాదిగా తరలివెళ్లారు. కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ హుజురాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి, బస్సును ప్రారంభించారు. అదేవిధంగా జమ్మికుంట మండలం కొత్తపల్లి వద్ద జెండా ఊపి బస్సును ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంత రమేష్, దేశిని కోటి, నేరేళ్ల మహేందర్ గౌడ్, తౌటం రవీందర్, బాలాస్ని రమేష్, పుల్లూరి సదానందం, స్వామిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, పుల్ల రాధ, ఆలేటి సుశీలం, అఫ స్ర్ తౌసిఫ్, పుష్పలతల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ తముళ్లు తరలివెళ్లారు. కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రైతు సంక్షేమంతో పాటు నిరుద్యోగ యువతకు విద్యారంగానికి పెద్దపీట వేసి, 55వేల పై చిలుకు వివిధ శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత భారత దేశ చరిత్రలో రేవంత్ రెడ్డికే దక్కుతుందని ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పాలనకు సంవత్సర కాలంలోనే రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కాంగ్రెస్ పాలనను ప్రజలు ఆశీర్వదించడంతో, బిఆర్ఎస్, బిజెపి ప్రతిపక్ష పార్టీలకు కంటగింపుగా మారిందని, మరో 10 సంవత్సరాల పాటు వారు ప్రతిపక్షంలో అలాగే ఉండిపోతారని ప్రణవ్ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న కాలంలో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి పూర్వ వైభవం తీసుకువస్తామని వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పెద్దపల్లిలో జరుగుతున్న, యువ వికాస సభకు 5మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని, వారి ఉత్సాహాన్ని చూస్తే, ఆనందం అనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నేరవేర్చిన నేత రేవంత్ రెడ్డి అన్నారు. తరలివెళ్లిన నాయకులలో కర్ర భగవాన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సుంకరి రమేష్, ఎర్రం సతీష్‌రెడ్డి, కె లక్ష్మారెడ్డి, దొమ్మటి వెంకన్న, పాతకాల సత్యం, సమ్మెట సంపత్, సలీం, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, శ్రీనివాస్‌పటేల్, విష్ణుదాస్ గోపాల్‌రావు, సునీత, రేణుక, మల్లీశ్వరిలతో పాటు వేలాది మంది పెద్దపల్లి సభకు తరలివెళ్లారు.

# బంగ్లాదేశ్ హిందువులపై దాడిని ఖండించిన హిందూ ఐక్యవేది




**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన,ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కల్టెక్టరేట్ వరకు నిర్వహించారు ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కల్టెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకుడు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని ఆరోపించారు. ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజురోజుకీ అధికమయ్యాయన్నారు, హిందూ ఐక్యవేదిక తరుపున ఖండిస్తున్నామన్నారు. హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతుడు సనంద స్వామీ, పురాణం మహేశ్వర శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**కమలాపూర్, ప్రభాతవార్త** ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య హెచ్చరించారు. కమలాపూర్ సిహెచ్సి ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలు గూడూరు, అంబాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించి సమయపాలన, అన్ని జాతీయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రసూతి సేవలు ఎన్‌సిడి వ్యాధిగ్రస్తుల వివరాలు, ల్యాబ్ ఫార్మసీ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం కేజీబీవీ స్కూల్ కమలాపూర్ సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితి, వంటశాలను అడిషనల్ కల్టెక్టర్ వెంకట్ రెడ్డి తో సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ డాక్టర్ నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ మాధవి, డాక్టర్ అరుణ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి రవీందర్, హెల్త్ సూపర్వైజర్లు, సిస్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అంగారక టౌన్‌షిప్ అభివృద్ధి పనులు

### - శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

### - హోజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**తిమ్మాపూర్, ప్రభాతవార్త** మండలంలో ని రామకృష్ణకాలనీలో అంగారక టౌన్ షిప్ (రాజీవ్ స్వగృహ) లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. పనుల్లో భాగంగా అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిని వేలం పాట ద్వారా ప్రజలకు అమ్మేశారు కానీ ఇక్కడ ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. మూడు సంవత్సరాల నుండి ఎంతోమంది సామాన్య ప్రజలు ప్లాట్లు కొనుక్కొని అనేక ఇబ్బందులు పడుతున్నామని విన్నవించిన నేపథ్యంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి స్పందించి టౌన్ షిప్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించారని తెలిపారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇక్కడ ఎంతోమంది రిటైర్డ్ ఎంప్లాయిస్ లక్షలు వెచ్చించి ప్లాట్లు కొనుక్కొని ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉండటం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుంది మొదట గ్రావిలింగ్ పనులు చేసి ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కల్టెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కల్టెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాచ్‌పాయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మానకొండూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొండ్ర సురేష్

**మానకొండూర్,ప్రభాతవార్త :** మానకొండూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోండ్ర సురేష్ భారీ మెజార్టీతో గెలుపొందినట్లు బుధవారం తెలిపారు. ఇటీవల రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ ఆదేశాల మేరకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోసం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆరుగురు అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు. మానకొండూరు గ్రామానికి చెందిన కోండ్ర సురేష్ కు 7 వందల ఓట్ల మెజార్టీ తో గెలుపొందినట్లు ఎన్నికల సంఘం వెల్లడించారు. నా గెలుపుకు సహకరించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నేతలకు కొండ్ర సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# శాతవాహనలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం

**వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్**

**కరీంనగర్ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను బుధవారం ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్ అధ్యక్షత వహించారు.విద్యార్థులకు తమ తరగతులతో పాటు ప్రత్యేక మెలుకువలు నేర్చుకోవాలని వాటితో మంచి ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు. ముఖ్య అతిథులుగా యునివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఆచార్య దామోదర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం, ఉద్యోగానికి అనుగుణంగా నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఈ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు.. విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్య ఆవశ్యకత తెలుసుకొని తమను తాము తమ భవిష్యత్తును చేజేతులారా నిర్మించుకోవడానికి ఇలాంటి నైపుణ్య కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.వాటిని పూర్తిగా విద్యార్థులు వినియోగించుకోవాలని తల్లిదండ్రుల ఆశయాలను, విశ్వవిద్యాలయ పేరును ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ మనోహర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షకులు డి విజయ ప్రకాష్, డా. ప్రదీప్ రాజ్, డా మనోజ్ కుమార్, హరికృష్ణ,వివిధ విభాగాల అధిపతులు, విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం పాల్గొన్నారు..




# కరీంనగర్ వార్త

## వ్యాసరచన పోటీలో పారామిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రజా పరిపాలన వారోత్సవాలలో భాగంగా ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలోని రాజీవ్ గాంధీ డీర్ పార్క్, అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్లో 8, 9వ తరగతి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించారు. అందులో శ్రీ హర్ష (తొమ్మిదవ తరగతి) మొదటి బహుమతి, కే. నాని (తొమ్మిదవ తరగతి) రెండవ బహుమతి, సూర్యతేజ (8వ తరగతి ) మూడవ బహుమతి గెలుపొందారు. వారికి డీఎఫ్ఓ కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లా సిహెచ్ బాలమణి బహుమతులు ప్రధానం చేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు ప్రతి విద్యార్థి తన వంతుగా కనీసం 10 మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# శాస్త్ర ప్రదర్శనలో ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శన, సెమినార్ పోటీలను సెయింట్ జార్జ్ పాఠశాలలో 3రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్యార్థులు శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచడం,వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా, ఉత్సాహపూర్వకంగా జరిగాయి..ఈ ప్రదర్శన లో ఆర్విన్ ట్రీ పాఠశాల రెండు బహుమతులను గెలుచుకుందనీ స్కూల్ ఛైర్మెన్ తెలిపారు. ఆరవ తరగతి విద్యార్థిని నియా "నీటి శుద్దీకరణ" ప్రక్రియను ప్రదర్శించి, వివరించి మూడవ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా సెలెక్ట్ కావడం అభినందనీయమన్నారు.అదేవిధంగా 9వ తరగతి విద్యార్థిని వైష్ణవి "మిల్లెట్స్" (చిరుధాన్యాల) గురించి ఉన్నతమైన అవగాహనతో మూడవ బహుమతి గెలుచుకుందన్నారు. ఈ విద్యార్థుల ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయన్నారు. ఈ విజయాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తాయన్నారు. పాఠశాల తరపున వారి శాస్త్ర సంబంధిత ప్రదర్శనలు ప్రోత్సహించడంలో సైన్స్ టీచర్స్ శివ నాగేశ్వర్,శ్వేతల కృషి కూడా ప్రశంసనీయమైనదని తెలిపారు..పాఠశాల ఛైర్మన్ బి రమణ రావు విద్యార్థుల సృజనాత్మక శక్తికి , ప్రతిభ ఎంతో గొప్పదని అభినందించారు.




## భగవతి పాఠశాలలో వంటకాల ప్రదర్శన



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల ప్రజలకు ఉండాల్సిన అవగాహనను గుర్తుచేస్తు వంటకాలతో మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందనే విషయాన్ని తెలియజేయడానికి విద్యార్థులు మంట లేకుండా చేసే వంటకాలను తయారు చేశారు.బుధవారం కరీంనగర్ భగవతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మెన్ బి. రమణారావు ప్రారంభించారు. విద్యార్థులు స్వయంగా అప్పటికప్పుడు తయారు చేసిన వంటకాల గురించి ప్రస్తావించారు. నేటి సమాజపు ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయన్నారు. పూర్వకాలంలో ఎక్కువగా సహజసిద్ధంగా లభించేటువంటి పండ్లు, కూరగాయలు, రోటిపచ్చడిలను, సిరిధాన్యాలను తీసుకోవడం వల్లనే ఎంతో ఆరోగ్యవంతంగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఎనిమిదవ, తొమ్మిదవ తరగతుల విద్యార్థులు పాల్గొని వివిధ రకాలైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఆరోగ్య లాభాల గురించి, వారు తయారు చేసిన వంటకాలలో ఉపయోగించిన వస్తువుల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగేశ్వరి లో ఫ్లాష్ మాబ్

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మండలం లోని రామకృష్ణ కాలనీ లో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ, పవర్ క్లబ్ ఆధ్వర్యంలో వోల్టీ పై 224 రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నీకల్ సింపోసీయం నిర్వహించినట్లు కళాశాల ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మొదటి రోజు బుధవారం వైజ్ఞానిక తపస్వి మల్లేశం ఎల్ ఈ డీ అవష్యకత, విధ్యుత్ బల్బ్ తయారు చేయటం పై విద్యార్థులకు అవగాహనా కల్పించారు.అనంతరం విద్యార్థులు స్వయంగా ఎల్ ఈ డీ బల్బ్ లను తయారు చేశారు.టెక్నీకల్ ఈవెంట్స్ పిపిటి ప్రజెంటేషన్, టెక్నో వాయిస్, టెక్నీకల్ క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ వంటి కార్యక్రమం లో విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ను నిర్వహించారు.కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి, నంయుక్త కార్యదర్శి జీ శ్రీనివాస్ రెడ్డి,,సీ. హెచ్ ప్రకాష్ రెడ్డి,వి. వినోద్, ప్రిన్సిపాల్ సీ. హెచ్ శ్రీనివాస్, కన్వీనర్ కె. చంద్ర మోళి, కో. కన్వీనర్ కె. రమేష్,, రాగం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పోరు బాట విజయవంతం చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్**



**మానకొండూర్,ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బిజెపి పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 06 అబద్దాలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలకు నిరసనగా, 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి పోరు బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బూత్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నేతలు పాల్గొనున్నట్లు తెలిపారు.

# సుడా ఛైర్మన్‌కు వినతి పత్రం అందజేత

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామం వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ ను సుడా నిధులతో రామకృష్ణ కాలనీ వరకు పొడ గించి వెంటనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని బుధవారం సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు మాచర్ల అంజయ్య గౌడ్ వినతి పత్రం అందజేశారు.కార్యక్రమం లో దావు సంపత్ రెడ్డి,మల్లారెడ్డి, మాచర్ల శ్రీనివాస్ గౌడ్,ఆవుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## భవితలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలో గల ఎల్ యం డీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం లో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు మండల విద్యాధికారి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు .అనంతరం జెండా ఊపి అవగాహన ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు సేవా చేయటం అంటే దైవానికి సేవ చేసినట్లు అన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఐ ఆర్పీ గణేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, వెంకటేశ్వర్లు,స్పెషల్ టీచర్ సుజాత, సీఆర్పీ పాల్గొన్నారు.



# పేరుకే ప్రజా పాలన నడిచేదంతా కార్పొరేట్ పాలన

## జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్

బోయినిపల్లి, ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ప్రజా పాలన అని కానీ నడిచేదంతా కార్పొరేట్ పాలన అని జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా కలెక్టరేట్ వరకు దాదాపుగా 5 కిలోమీటర్ల పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిన్నటి రోజున ప్రజా పాలనలో 365 రోజులు సంవత్సరం గడిచిందని సంబరాలు చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి మేము గత ఎనిమిది నెలల నుండి సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఉద్యమం చేస్తున్నప్పటికీ, మేము వచ్చి 100 రోజులు కూడా కాలేదు కొత్త సంసారం ఇప్పుడే మా ప్రభుత్వాన్ని బదనం చేస్తూరని మాట్లాడిన ముఖ్యమంత్రి మీ లెక్క ప్రకారమే నిన్నటికి సంవత్సరం గడిచింది కదా ఈ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల యొక్క బాధలు మీరు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి సర్పంచులకు వెంటనే బిల్లులు ఇయ్యాలని మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచుల పెండింగ్ బిల్లులపై మాట్లాడకపోవడం కక్ష సాధించే చర్యగా మేము భావిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సర కాలంలో మీ వైఫల్యాలను ఎత్తి చూపుతూనే మాకు సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల విషయంలో పల్లెలలో మా గ్రామ ప్రజలను మద్దతు కూడా కట్టుకొని సమాజంలో ఉన్న ఉద్యమకారుల మద్దతు కూడగట్టుకొని పెద్ద ఎత్తున మీ ఉద్యమం చేస్తామని చెప్పేసి ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు.



9వ తారీకు నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనైనా పెండింగ్ బిల్లులపై చర్చించి వెంటనే సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పెట్టాలని మేము డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 27వ తేదిన నుండి అమరవీరుల స్తూపం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గనప శివజ్యోతి, గౌరవ సలహాదారులు చాకలి రమేష్, బొజ్జం మల్లేశం, ఖేండె గంగాధర్, మల్యాల దేవయ్య, జిల్లా కార్యదర్శి కోల నర్సయ్య, గున్నాల లక్ష్మణ్, చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శి గాండ్ల సుమతి, సిరికొండ శ్రీనివాస్, తాడేపు ఎల్లం, దోమకొండ ఎల్లం, ఏనుగుల కేశవరావు, మంతెన సంతోష్ రెడ్డి, నారె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షునిగా.. చల్లూరి రాహుల్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలల క్రితం 119 నియోజకవర్గాలలో ప్రజాస్వామ్యబద్ధంగా యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలను ఎన్నికల ద్వారా ఎన్నుకుంది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో 28మంది అభ్యర్థులు పోటీ చేసారు.



రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఫలితాలు బుధవారం వెల్లడించగా, హుజూరాబాద్‌కు చెందిన చల్లూరి రాహుల్ 3228 ఓట్లతో అధ్యక్షుడిగా గెలుపొందినట్లు కమీషన్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈసందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, నా మీద పెట్టిన నమ్మకాన్ని మరింత బాధ్యతగా స్వీకరించి, అన్ని వర్గాల ప్రజలతో 5మండలాల పరిధిలో యువతను ఒక్క తాటిపై నడిపిస్తూ, కాంగ్రెస్ పార్టీల బలోపేతానికి తన వంతుగా మరింత కృషి చేస్తానని రాహుల్ అన్నారు. తన నియామకానికి సహకరించిన ఒడితల ప్రణవ్‌కు, టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్‌కు, హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల కాంగ్రెస్ పార్టీ నేతలకు పేరు పేరున రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ ఎన్నిక పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు హర్షం వ్యక్తం చేసారు.

# గురుకుల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక తో పాటు బిఆర్ఎస్, బిఆర్ఎస్వి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు. స్నానాల గదులు వంటగది భోజనశాల తరగతి గదులను, నిద్రించే గదులను వారు పరిశీలించారు. పలు ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం కనబడింది. బాత్రూంలో పరిశుభ్రంగా ఉన్నాయి. విద్యార్థినీలను కలిసి భోజన సదుపాయాల గురించి విద్యార్థుల ను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోపాలున్న తమకు ఫోన్ చేయాలని వారు పిల్లలకు సూచించారు. వారితో కలిసి భోజనం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలను సందర్శించి వాటిలో ఉన్న లోటుపాట్లను ఒక నివేదిక రూపంలో తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు. ముద్దముద్దగా ఉన్న ఆహారం తినలేక అర్ధాకలితో ఉంటున్నారని అన్నారు. పిల్లలు అర్ధాకలితో ఉంటే చదువు పై మనసు లగ్నం చేయలేరని, వెంటనే ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని పంపించాలని అన్నారు. ప్రభుత్వం పంపిన బియ్యం నాసిరకంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితి వస్తుందని, ఇందులో



అందులో పని చేసే వారిని అనేదేముండదని వారన్నారు. గదులు కొరతగా ఉన్నందువల్ల పిల్లలు పడుకోవడం ఇబ్బందిగా ఉందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గదుల కొరతను తీర్చాలని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కేశిరెడ్డి లావణ్య, ఉజ్మా నూరీన్, నాయకులు కొయ్యడ శ్రీదేవి, బిఆర్ఎస్వి నాయకులు వడ్లకొండ కిరణ్, అనుదీప్, అరవింద్, విజయ్, గాలి సాయి, ఆకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ ఆటల పోటీలపై అధికారుల సమావేశం

వీణవంక, ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీల నిర్వహణపై బుధవారం ఎంపిడిఒ మెరుగు శ్రీధర్ అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాధికారి ఎస్. శోభా రాణి, ఎస్సై తోట తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సిఎం కప్ ఆటల పోటీలలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయి ల నుండి ప్రతిభ గల క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ఒలంపిక్ స్థాయికి తీర్చిదిద్దడానికి, ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి పోటీల్లో 14 నుండి 20 బాల బాలికలకు ఆరు రకాలైన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగా, అథ్లెటిక్స్ ఈ నెల 11న బాలికలకు, 12న బాలురకు వీణవంక గ్రామంలో ఈనెల 9 న పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీలకు హాజరయ్యే వారు విధిగా తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్ కు వెళ్లి రిజిస్టర్ చేయించుకొని వచ్చిన ప్రింట్ ద్వారా పోటీల్లో పాల్గొనాలని ఎంపిడిఒ వివరించారు.

# బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

కేసముద్రం, డిసెంబర్ 4, ప్రభాతవార్త: బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీం పని చేస్తున్నదని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాలలో, బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురి చేసినా, వేధించి ఇబ్బందికి గురిచేసినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. చిన్నచిన్న విషయాలకే బాలికలు ఆవేదనకు గురికావద్దని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని కోరారు. మహిళలకు, బాలికలకు ఆపద సమయంలో ఎలాంటి సహాయం కావాలన్నా షీ టీం వాట్సాప్ నంబర్‌కు (8712656935) సమాచారమివ్వాలన్నారు. మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని అన్నారు. ప్రయాణాలు చేసేటపుడు టి-సేఫ్ యాప్ ఉపయోగించాలని, దాని వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తుల ద్వారా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత, కుటుంబ సమాచారం, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పెట్టవద్దన్నారు. మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడితే టోల్‌ఫ్రీ నంబర్ 1930, ఇతరత్రా ఎలాంటి సమస్యలు ఎదురైనా డయల్ 100ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో పిసి సుప్రజ, షీటీం సిబ్బంది అరుణ, రమేష్, స్కూల్ హెచ్ఎం నవీన్, పాఠశాల చైర్మన్ శిరీష, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం కప్ ఆటల పోటీలపై అధికారుల సమావేశం

బోయినిపల్లి, ప్రభాత వార్త: ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీల నిర్వహణపై బుధవారం బోయినిపల్లి మండల కేంద్రంలో ఎస్. వినోద్, సీఈవో, జడ్‌పిపి రాజన్న సిరిసిల్ల (మండల ప్రత్యేక అధికారి) అధ్యక్షతన మండల లెవెల్ కమిటి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. క్రీడా పోటీలకు గ్రామ పంచాయతీ స్థాయి డిసెంబర్ 7, 8వ తేది, మండల స్థాయి 10 నుండి 12వ తేదిలలో జరుగును. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ ఆటల పోటీలు విజయవంతంగా పూర్తి చేయుటకు అందరు పాలు పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ఎంఈఓ శ్రావణ్ కుమార్, ఎస్సై పృథ్వీరాజ్ గౌడ్, పీడీలు, పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.



# వీణవంక మండలంలో స్వల్ప భూప్రకంపనలు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రముతో పాటు మండలంలోని నర్సింగాపూర్, వల్భాపూర్, కనపర్తి, పోతిరెడ్డి పల్లి, లస్మక్క పల్లి గ్రామాల్లో బుధవారం 7 గంటల 27 నిమిషాల నుండి స్వల్ప భూకంపం సంభవించినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

# భారీ బందోబస్తు నడుమ యువ వికాసం సభ

**- పెద్దపల్లిలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతం**

**- ఊపిరి పీల్చుకున్న పోలీసు యంత్రాంగం**

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.



ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్ద కల్వల లక్ష మందితో జరిగిన యువ వికాసం భారీ బహిరంగ సభకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసులు గట్టి బందోబస్తు కల్పించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రశాంతంగా ముగిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకోనున్న సందర్భంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం పేరిట పెద్దపల్లి పెద్ద కల్వలలో లక్ష మందితో భారీ బహిరంగ సభ బుధవారం జరిగింది. ఈ సభకు ముందుగానే రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ నేతృత్వంలో గట్టి బందోబస్తు చర్యలను చేపట్టారు. 2వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. 7గురు ఎస్పీలు, 3గురు అదనపు ఎస్పీలు, 15 మంది డీఎస్పీలు, ఏసీపీలు, 48 మంది సిఐలు, 121 మంది ఎస్ఐలు, 15 మంది మహిళా ఎస్ఐలు, 316 మంది ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, 846 మంది పిసిలు, 384 మంది హోంగార్డులు, 70 మంది క్యూఆర్‌టిలు, 10 మంది స్పెషల్ పార్టీ పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూశారు. కలెక్టరేట్‌లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిలాఫలకాల ప్రారంభోత్సవాల, రూఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, అక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టార్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందుగానే చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగియడంతో రామగుండం కమిషనరేట్ పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నవితరణ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం లయన్ లీడర్ జీఎల్టీ కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక వికాసం వికలాంగుల కేంద్రంలోని చిన్నారులకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ వల్స నీలయ్య, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, కోడూరి సతీష్, ఆడెపు సదానందం, తమ్మనవేణి సతీష్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 12 వ వార్డు ఉప్పరిపేట్ లో దాసాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ పూజలో పాల్గొని దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి గారు మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు గారు కౌన్సిలర్ నక్క జీవన్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు రమణ రావు జమాలకర్ రావు వినయ్ రావు గిరిధర్ రమేష్ బాబు ఆలయ కమిటీ సభ్యులు భగవంత రావు భూమా రావు విద్యాసాగర్ రావు కిషన్ రావు మరియు తదితర నాయకులు

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అశాది హరీష్

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా అశాది హరీష్ ఎన్నికైనారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగష్టు సెప్టెంబర్ నెలలో జరుగగా బుధవారం ఫలితాలు వెలువడగా అధ్యక్షులుగా ఆసాది హరీష్, ఉపాధ్యక్షులుగా మద్దులపెల్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా చెకుట శేఖర్. గా విజయం సాధించారు పలువురు ప్రజప్రతినిధులు వారిని అభినందించారు

## సైబర్ నేరాల, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**- సైబర్ సెల్ డిఎస్పీ డివి రంగా రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:.



సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సైబర్ సెల్ డి.ఎస్.పి డివి రంగారెడ్డి పేర్కొన్నారు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఐపిఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ దీ.జు రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్నుత వీలిశ్రీ మోసాలు,తిశిరీ ఫైల్‌ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి.ఈ యెక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి పంచామృత అభిషేకము

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలస సహస్ర లింగాల దేవాలయం లో సుబ్రహ్మణ్యస్వామి జన్మదినం పురస్కరించుకొని తేది 7 డిసెంబర్ శనివారం రోజున ఉదయం 7:30 నుండి 11 గంటల వరకు స్వామివారికి పంచామృత అభిషేకము భక్తులచే స్వయంగా అభిషేకం చేసుకునే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అ కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సహస్ర లింగాల దేవాలయం వ్యవస్థాపకులు చైర్మన్ నలమాస గంగాధర్ కోరారు

# పెద్దపల్లి వార్త

## జిడికె 7 ఎల్ఇపిని సందర్శించిన డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిడికె 7 ఎల్ఇపి గనిని డైరెక్టర్ పిపి అండ్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గనిలో ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయారు. సింగరేణి నుంచి రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరితగతిన అందించేందుకు అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట జిఎం సేఫ్టీ కార్పోరేట్ చింతల శ్రీనివాస్, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా, ఆర్జీ 2 ఏరియా అఫీషియేటింగ్ జిఎం ఎస్.మధుసూదన్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఏరియా సర్వే అధికారి బి దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## విద్యార్థులు చదువులతోపాటు ఆసక్తి గల రంగంలో రాణించాలి

**- విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ యాదగిరి గౌడ్**

**- నేషనల్ కరాటే పోటీల్లో సత్తా చాటిని విశ్వభారతి విద్యార్థులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యార్థులు చదువులతోపాటు ఆసక్తి గల రంగంలో రాణించాలని విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ యాదగిరి గౌడ్ అన్నారు. ఒకేనోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పూణేలో జరిగిన 27వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విశ్వభారతి హైస్కూల్, నవోదయ హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. కరాటే పోటీల్లో బంగారు, వెండి పతకాలతోపాటు విద్యార్థులు సర్టిఫికేట్స్ అందుకున్నారు. బుధవారం వారిని విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ అభినందించారు. ఆత్మరక్షణ విద్యలో విద్యార్థులు శిక్షణ పొందాలని, తద్వారా ఆపద సమయంలో మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇన్‌ఛార్జిలు జగన్, మధూకర్, అశోక్ తదితరులున్నారు.

## సీఎం సభలో ప్ల కార్డులతో నిరసన సెగ

పెద్ధపల్లి ప్రభాతవార్త:

పెద్ధపల్లి లో మంగళవారం యువజనోత్సవ యువ వికాసం సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగా సభలో పలువురు మంత్రులు మాట్లాడుతుండగా నిరసన సెగ రగిలింది. సింగరేణిలో మారు పేర్ల మీద సింగరేణి ఉద్యోగాలు చేస్తున్న వారిని గుర్తించి సమస్యను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరుతూ సీఎం బహిరంగ సభలో సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులు ప్ల కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని నిరసన కారులను శాంతిప చేశారు.



# చొప్పదండి వార్త

## గురుకుల పాఠశాలను సందర్శించిన తెలంగాణ విద్యాశాఖ కమిటీ సభ్యులు

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండలంలోని తాటిపల్లి లో బాలికల గురుకుల పాఠశాలను బుధవారం తెలంగాణ విద్యాశాఖ కమిటీ సభ్యులు సందర్శించారు, ఈ సందర్భంగా కమిటీ సభ్యులు విశ్వేశ్వర్ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ మహేష్ లు గురుకులంలోని హాస్టల్లో గల వసతులను రికార్డులను పరిశీలించారు, విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని, ఇందుకోసం వంట మనుషులు జాగ్రత్తలు వహించాలన్నారు, ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడవద్దని, కూరగాయలను 23 సార్లు శుభ్రపరచి వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు, పాఠశాలలో గల డైనింగ్ హాల్ డార్మెటరీ వాష్రూమ్స్ హాస్టల్ స్టోర్ రూమ్లను వారు పరిశీలించారు, బయట వ్యక్తులను లోనికి రాని వద్దని, భోజనం విషయంలో ఎటువంటి లోటుపాటు లేకుండా చూడాలన్నారు, అనంతరం, పాఠశాల కేంద్ర ఉపాధ్యాయులు, ఇంటర్



విద్యార్థులతో వారు కలిసి విద్యాబోధన తదితర అంశాలపై చర్చించారు, కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు

## చొప్పదండిలో స్వల్ప భూకంపం

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలో స్వల్ప భూకంపం సంభవించింది బుధవారం పట్టణంలోని విజయనగరం కాలనీలో రామాలయం సమీపంలో ఈ స్వల్ప భూకంపం వచ్చినట్లు స్థానికులు తెలిపారు ఉదయం ఏడు నుండి ఏడున్నర గంటల మధ్య సమయంలో ప్రకంపనాలు రావడంతో ఇంట్లో వారు భయాందోళనకు గురై ఇంటి బయటకి ఊరికి వచ్చారు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి స్థానికులు కందుల స్కైలాబ్ గౌడ్ ల నివాస గృహాలు వంపించడంతో వారు బయలుదేరి బయటికి వచ్చారు రామాలయం సమీపంలో కూడా పలు ఇళ్లలో ఇలాంటి ప్రకంపనాలు సంభవించినట్లు స్థానికులు తెలిపారు ఏ ప్రాంతంలోని వారు భయంకరమైన గురయ్యారు

## రాగంపేట పశు వైద్య శిబిరం విజయ వంతం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల పరిధిలోని రాగంపేటలో గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతం అయ్యింది బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పి.వి.నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం కోరుట్ల కళాశాల ప్రొఫెసర్లు,పశువైద్య విద్యార్థులు 370 అవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు చూడి నిర్ధారణ, పునరుత్పత్తి సమస్యలు, పొదుగు వాపు, గొర్రెలకు నట్ట వ్యాధి గాలి కుంటు టీకాలు, ఇచ్చి చికిత్స అంద చేయడమే కాకుండా మైక్రోస్కోప్ సహాయం తో అవసరమైన పశువులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు నట్టల మందులు, గర్భస్థ మందులు బలవర్ధక ఖనిజ లవణాల మిశ్రమం, గడ్డి మొక్కలు అందించి పశువుల పెంపకంలో రైతులకు మెలుకువలు తెలియ చేసారు.రాగంపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన డాక్టర్ అంబిక , డాక్టర్ రామకృష్ణలకు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో జాతీయ సేవ పథకం సమన్వయ కర్తలు డాక్టర్ జి అంబిక, అధ్యాపకులు డాక్టర్ ఆనిల్ కుమార్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ విశాల్, 25 మంది వెటర్నరీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఆర్నకొండ పశు వైద్యాధికారి సడిగే రామకృష్ణ, గోపాల మిత్ర శ్రీనివాస్, రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మామిడి రాజేశం గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పశువుల పెంపకం దార్లు, రాచకొండ లచ్చయ్య, దాడి భీమయ్య, దీకొండ లచ్చయ్య పాలమాకుల మునిందర్ తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ఇంటిలిజెన్స్ ఎస్పీ

మల్యాల/ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయం స్వామి వారి ని బుధవారం హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్పి శిరీష దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వాద మండపం వద్ద స్వామివారి ఆశీస్సులను అందించారు, కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ హరిహరనాథ్, రాజేందర్ రెడ్డి, అవుట్పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్తోపాటుఅర్చకులు పాల్గొన్నారు

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ కొత్తూరు మహేష్

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్లాపూర్ సంబేపల్లి గ్రామం గ్రామాలలో పశు వైద్య శిబిరాలను జువ్వాడి చుక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ప్రారంభించారు .పశు వైద్య కళాశాల కోరుట్ల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు రైతులు పశువుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని కోరారు .పాడి సంపద బాగుంటేనే రైతుకు లాభాలు వస్తాయని అన్నారు .ఈ సందర్భంగా ఆయన కోరుట్ల పశు వైద్య కళాశాల వైద్యులను ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



రాజేందర్ ఏ డి ఏ డాక్టర్ వినోద్ కుమార్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి డైరీ సెక్రటరీ రఘుపతి రెడ్డి వైద్యులు జగన్మోహన్ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ సందీప్ సురేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శాకారం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముత్యం శంకర్ ఎన్నిక

**మల్యాలప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల ఏర్పాట్లు భాగంగా ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో ఫలితాలను బుధవారం వెల్ల డించారు, ఈ మేరకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కు చెందిన ముత్యపు శంకర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు, శంకర్ ఇప్పటికే చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతుండగా జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఉండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల మండల వ్యాప్తంగా శంకర్ అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్స వాలు నిర్వహించారు



## సీఎం సభకు భారీగా తరలిన జనం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండలం నుండి పెద్దపల్లిలో నిర్వహించే సీఎం సభకు మండలం నుండి భారీ జనం తరలి వెళ్లారు . చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యం మండలంలోని అన్ని గ్రామాల నుండి జనం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ప్రజా పాలనల విజయోత్స వాల సందర్భంగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కౌన్సిలర్లు కొట్టే అశోక్ పెరుమళ్ళ గంగయ్య గౌడ్ నాయకులు పురం రాజేశం పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా తిరుపతి



**మల్యాలప్రభాతవార్త** మల్యాల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా మండల కేంద్రం చెందిన మాజీ వార్డు మెంబర్ శనిగరపు తిరుపతి ఎన్ని కయ్యారు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీల కు ఇటీవల ఆన్లైన్ లో నిర్వ హించిన ఎన్నికల ఫలితాలను బుధవారం ప్రకటించారు, చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన వెల్మ కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మల్యాల లో సంబరాలు నిర్వహించారు

## మల్యాల లో భూకంప బుగులు

మల్యాల/ప్రభాతవార్త మల్యాల మండలంలో ఒక్కసారిగా ఉదయం 7:30 సమయంలో భూ ప్రకంపన లతో ప్రజలు ఉక్కిరిబిక్కి ర య్యారు, ఉన్నట్టుండి ఉదయాన్నే ఇంటి కిటికీల తలుపులు ప్రకంపనలతో శబ్దం రావడం భయభ్రాంతులకు గురిచేసింది, ఇండ్లల్లో పాత్రలు వైబ్రేషన్ కి గురి కావడం తోపాటుగా ధ్వని శబ్దా లఅగుపించడం తో ప్రజలు,, ఆశ్చర్యానికి ఆందోళనకు గుర య్యారు, కొద్ది సెకండ్ల పాటు ఈ ప్రకంపనల ప్రభావం చుట్టుపక్కల కూడా ఇదేవిధంగా కొనసాగింది, ఆ తర్వాత తెలుగు రాష్ట్రాలలో భూమి కనిపించిందని వార్తలు సోషల్ మీడియాలో రావడంతో, ఊపిరి పీల్చుకోగా, పలుచోట్ల భూ ప్రకంప నలపై చర్చ నియాంశంగా మారింది,

## సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన మల్యాల కాంగ్రెస్ శ్రేణులు

మల్యాల/ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన యువశక్తి, యువ వికాసం సీఎం రేవంత్ రెడ్డి సభకు మల్యాల మండలం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు, బస్సులలో సభకు బయలుదేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి,నాయకులు మేక లక్ష్మణ్, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ బత్తిని అనిల్, హరినాథ్, కోల రాజేశం, హనుమంతు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు,

# విజయవంతంగా కుటుంబ నియంత్రణ వారోత్సవాలు

**- వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 153 మందికి ఆపరేషన్లు**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు, డిసిఎస్‌హెచ్ డాక్టర్ పెంచలయ్యల ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ వారోత్సవాలు విజయవంతంగా జరిగాయి. మగవారికి కోత కుట్టు లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ వసంత రావు, డాక్టర్ రమేష్, డాక్టర్ రవీందర్, పిహెచ్‌సి వైద్యులు దివ్యశ్రీ, సంపత్, రేఖ, శరణ్య, అనిత, రేణుప్రియ, వేణు మాధవ్, వేణుగోపాల్ రెడ్డిలు వివిధ గ్రామాల నుంచి ఎఎన్ఎంలు, ఆశాల ద్వారా ఈ శిబిరానికి తరలించారు. కాగా ఈ వారోత్సవాల్లో భాగంగా మొత్తం 153 మందికి ఆపరేషన్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ శిబిరాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు తెలిపారు. కార్యక్రమానికి సహాయ, సహకా రాలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్సీఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల

**- వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేశ్వర్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల అవుతుందని వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేశ్వర్ తెలిపారు. బుధవారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో వేములవాడ ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 9 న ముగుస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ఈనెల 30 న ప్రకటించబడునని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు, టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను, టీచర్స్ ను ఆర్డీఓ కోరారు. స్పెషల్ సమ్మరి రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటించడం జరుగుననీ ఆర్డీఓ తెలిపారు. ఈ సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారపు శ్రీనివాస్ (కాంగ్రెస్), పోలాస నరేందర్ (బిఆర్ఎస్), పిన్నింటి హన్మాండ్లు (బిజెపి), సిహెచ్ రామస్వామి గౌడ్ (టిడిపి) పార్టీల నేతలతో పాటుగా ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ లు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం


కోనరావుపేట, ప్రభాతవార్త.



కోనరావుపేట మండలానికి 108 అంబులెన్స్ ను మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ కోనరావుపేట మండలశాఖ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలకు ఆసుపత్రికి వెళ్లేందుకు వీలుగా ఉండేందుకు 108 అంబులెన్స్ ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా మండల ప్రజల పక్షాన ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, అజీమ్, బాశెట్టి నాగరాజు, మాజీ ఎంపిటిసి నర్సింహ చారి, నాయకులు బైరగోని నందు గౌడ్, రవీందర్ రెడ్డి, సదానందం, మానుక సత్యం, అవదూత శ్రీధర్, బాధవేని బాలరాజు, రాస రవీందర్ రెడ్డి, బొర్ర రవీందర్, సల్లా కార్తీక్ గౌడ్, అవురం సురేష్ తదితరులున్నారు.

# చందుర్తి మండలంలో జోరందుకున్న వరి నాట్లు

చందుర్తి డిసెంబర్ 4 ప్రభాతవార్త :



చందుర్తి మండలం లో వరినాట్లు జోరందుకు న్నాయి, యాసంగి సీజన్ వరినాట్లు ముందు గానే రైతులు తుకాలను పోసి దుక్కులు దున్ని వరి నాట్లు వేస్తున్నారు, మండలంలో పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తుండగా కూలీల కొరత అధికంగా ఉండడంతో బీహార్, మహారాష్ట్ర, చత్తీస్ ఘ డ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి వరి నాట్లు వేస్తున్నారు, ఎకరాకు 5000 చొప్పున వరి నాట్లకు చెల్లిస్తున్నారు,పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడి రావడంతో రైతులు వరి పంట పైనే దృష్టి సారిస్తున్నారు. ఏది ఏమైన చందుర్తి మం డలం లో వరి నాట్లు ఊపందు కుంటు న్నాయి.

# వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా న్యాత నవీన్ ఎన్నిక

చందుర్తి డిసెంబర్ 4 ప్రభాతవార్త :




వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థికి జరిగిన డిజిటల్ ఎన్నికల్లో చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన న్యాత నవీన్ 7693 ఓట్లను కైవసం చేసుకున్నారు. గత రెండు మాసాల క్రితం జరిగిన ఆన్లైన్ ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి ధర్మపురి శ్రీనివాస్ 2727 ఓట్లను పొందారు. దీంతో న్యాత నవీన్ 4966 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికల నిర్వాహకులు బుధవారం ప్రకటించారు. దీంతో న్యాత నవీన్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆయనకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘం నాయకులు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ముందుకు సాగుతామన్నారు. తన విజయాన్ని నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తామన్నారు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ ముందుకు సాగుతానన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- కాంగ్రెస్ నేత పొన్నం లక్ష్మణ్**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ గ్రామంలో పెరుమండ్ల రాధ అనే లబ్ధిదారులకి సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుందని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ,మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అక్రోజు స్వరూప,యూత్ కాంగ్రెస్ నాయకులు మోతుకూరి సాయి కుమార్ గౌడ్,పొన్నం వెంకటేష్, బందెల మల్లేశం,గున్నాల రాములు తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ వార్త

# ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



ఏడాది కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తూనే వచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. రైతులకు రైతు భరోసా అందలేదని, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదని అన్నారు. కాంగ్రెస్ సంవత్సర కాలంలో ఏం చేసిందో చెప్పి సంబురాలు జరుపుకోవాలని, ప్రజలు కూడా కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గోపు బాలరాజు, నమాల శేఖర్, సగ్గు రాహుల్, పరమేష్, రాకేష్, మంద రాజేందర్ తదితరులున్నారు.

# హిందువులపై దాడులను నిరసిస్తూ నిరసన

వేములవాడ, ప్రభాతవార్త.



బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న భౌతిక దాడులను నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక ప్రతినిధులు బుధవారం నిరసన తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం ముందు బుధవారం శాంతియుతంగా నిరసన తెలిపి బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న భౌతిక దాడులను వారు తీవ్రంగా ఖండించారు. అనంతరం సిరిసిల్లకు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందస్తుగా మాజీ సర్పంచ్ అరెస్ట్

చందుర్తి డిసెంబర్ 4 ప్రభాత వార్త :



మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయా లని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధం కాదా తాజా మాజీ సర్పంచ్ ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్ము అంజయ్య ను చందుర్తి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు,సాయంత్రం సొంత పోచకత్తుపై వదిలిపెట్టారు, ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చందుర్తి మండలంలో భూకంపం

చందుర్తి డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లో బుధవారం ఉదయం సల్ప భూకంపం జరిగింది, చందుర్తి,మూడపల్లి,మర్రిగడ్డ,ఆశిరెడ్డి పల్లి,తిమ్మాపూర్, బండపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ఉదయం 7 గంటల సమయంలో భూ ప్రకంపనలు జరిగాయి.దీంతో ఇంట్లోని వస్తువులు కదలడం తో భూమి కదులుతుంది అని ప్రజలు భయాందోళన చెందారు.సుమారు 5 సెకన్లు కదిలినట్లుగా ఆయా గ్రామ ప్రజలు తెలిపారు.గత ముప్పై సంవత్సరాల వ్యవధిలో ఇది రెండో సారి భూ కంపం వచ్చినట్లుగా గ్రామస్తులు చర్చించుకున్నారు.

# మంథని డివిజన్ నుండి 30వేల మంది కార్యకర్తల తరలింపు

**- అన్ని తానై నడిపించిన శ్రీనుబాబు**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనటానికి వచ్చిన సందర్భంగా జనసమీకరణలో భాగంగా మంథని డివిజన్ నుండి దాదాపు 30వేల మందిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్యమంత్రి సభకు తరలించటంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు అన్ని తానైన నడిపించి సభ విజయవంతంలో కీలక భూమిక పోషించారు. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల నుండి అత్యధికంగా 30వేల మందిని తరలించటం ఆశామాషి కాదు. గత రెండు రోజుల నుండి మంథని డివిజన్‌లో పర్యటిస్తూ గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ శ్రీనుబాబు ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసే విధంగా మంథని నుండి అధిక సంఖ్యలో జనాలను తరలించటంతో సఫలీకృతుడైనాడు. నాలుగు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులకు పూర్తి స్థాయిలో భాధ్యతలు అప్పగించి వారి ద్వార గ్రామస్థాయిలో నుండి ప్రజలను, రైతులను, మహిళలను ముఖ్యమ ంత్రి సభకు తరలివెళ్లే విధంగా తగిన విధంగా సూచనలు చేసి వారి ద్వార సభను విజయవంతం చేసేవిదంగా చూశారు. దీనిలో భాగంగా డివిజన్‌లోని అన్ని గ్రామాల నుండి రైతులు, మహిళలు, కార్యకర్తలు అదిక సంఖ్యలో తరలివెళ్లే విధంగా కృషిచేశారు. సభకు తరలివెళ్లే విధంగా రైతులకు, కార్యకర్తలు అవసరమైన వాహనాలతో పాటు వారికి భోజన సౌకర్యం కల్పించారు. గ్రామాల్లో నుండి పెద్దపల్లి సభకు తరలివెళ్లే వారికి శ్రీనుబాబు స్వయంగా దగ్గరుండి ప్రతి వాహనం ఎక్కి వారికి సూచనలు చేస్తూ మీటింగ్‌కు పంపించారు. సభకు వెళ్లే ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారికి అభివాదం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. మంత్రి శ్రీదర్‌బాబు ఆదేశం మేరకు మంథని డివిజన్ నుండి పెద్ద ఎత్తున ప్రజలను, రైతులను, కార్యకర్తలను తరలించటంలో విజయం సాధించారు. అదేవిధంగా పెద్దపల్లిలో బుధవారం జరిగిన ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న సభకు స్వచ్ఛందంగా తరలివచ్చినందుకు మం త్రి శ్రీదర్‌బాబు తో పాటు శ్రీనుబాబు డివిజన్ ప్రజలకు, రైతులకు, మహిళలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో ఇందిరా శక్తి పథకం కింద మంజూరైన స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటి స్తూ గ్యారెంటీ పథకాల అమలు చేస్తుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంవత్సరంలో కాలంలో అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో కృతజ్ఞతలు పాల్గొనాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యంతో పాటు. 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ సౌకర్యం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ను అందించడం జరిగింది అన్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మెప్మా సెక్షన్ వారు నిర్వహించిన బ్యాంకు లింకేజీ 18 సంఘాలకు గాను రూ. 2,40,00000 లు మరియు పి ఏం స్వనిధి 20 మంది రూ.2,30,000 లు లబ్దిదారులకు మంత్రి చేతుల మీదగా చెక్కులను అందజేయడం జరిగింది. అనంతరం మహిళా స్వశక్తి వారు నిర్వహించిన రంగోలి, తెలంగాణా జానపద గేయాలు, ఫుడ్ స్టాల్, చేతి వృత్తుల స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుద్య కార్మికులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మంథని మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహార్, కిసాన్ సెల్ జిల్లా ఛైర్మన్ ముసుగుల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు వద్దాల శ్రీనివాస్ రెండు సురేష్ రెడ్డి నూకల బాన య్య, రామ్ రాజశేఖర్, కౌన్సిలర్స్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మెప్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-డిప్యూటీ కార్యదర్శి డి.ఎస్ వెంకన్న**

మంథనిరూరల్ ప్రభాతవార్త



విద్యార్థులు చదువు పట్ల శ్రద్ద చూపి ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రెటరీ డిఎస్ వెంకన్న అన్నారు. బుధవారం గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల మంథనిలో ప్రెసార్ డె సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం వల్ల నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని, విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలని కళాశాల తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయన పేర్కొన్నారు . వచ్చే విద్యా సంవత్సరం నుండి మంథని జూనియర్ కళాశాలకు రెండు ఒకేషనల్ గ్రూపులు పెంచుతున్నామని దీనితో ఈ ప్రాంత విద్యార్థులు న్యాయం జరుగుతుందని డిప్యూటీ కార్యదర్శి వివరించారు. కళాశాల అధ్యాపకులు ఉత్తమమైన విద్య అందించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, డిప్యూటీ వార్డెన్ సుహాన, అధ్యాపకులు సువర్ణ,శైలజ, అరుణశ్రీ, రజిత, పిడి శ్వేత,అనిత, మరియు బోధినేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ గురుకుల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్నను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

# జిల్లా నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మొట్టమొదటి క్రీడాకారిణి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్ విద్యార్థి చిరంజీవి వారుగొండ హేమ హాసిని ఈనెల రెండవ తేదీ వరంగల్లో జరిగిన తెలంగాణ స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 బాక్సింగ్ పోటీలలో బంగారు పతకం సాధించి ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో విద్యార్థిని ఇంటి వద్ద తల్లితండ్రుల వారుగొండ కిషోర్ కుమార్ సుశీల సమక్షంలో బుధవారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అభినందించారు మన జగిత్యాల జిల్లా నుండి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మొట్టమొదటి క్రీడాకారిణిగా హేమహాసిని నిలిచింది ఇప్పటివరకు మూడుసార్లు జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలకు పెద్ద పీట వేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శ్రీలత రామ్మోహన్ రావు కూతురు రాజేష్ పాల్గొన్నారు

# మంథని వార్త

## అన్ని మతాల సారంశం ఒక్కటే

**- మన జ్యోతి ఆశ్రమ నిర్వహకులు లియో పాల్స్ లారీ**

ముత్తారం, డిసెంబర్ 04, ప్రభాతవార్త.



అన్ని మతాల సారంశం ఒక్కటేనని మన జ్యోతి ఆశ్రమ నిర్వహకులు లియో పాల్స్ లారీ అన్నారు. ఒకే దేవుడు- ఒకే దేశం అనే సిద్ధాంతాన్ని అందరికీ తెలిపేందుకు మన జ్యోతి ఆశమం ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలి జిల్లాలో గల మన జ్యోతి ఆశ్రమ నిర్వహకులు లియో పాల్స్ లారీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు శ్రీమన్నారాయణ శ్రీలహరీ కృష్ణ భక్త బృందంతో ఆల్ ఇండియా ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని పద్మశాలి పంక్షన్ హాల్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముత్తారంతోపాటు పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన జ్యోతి ఆశ్రమ నిర్వహకులు లియో పాల్స్ లారీ మాట్లాడుతూ ఒకే దేవుడు ఒకే దేశం అనే సిద్ధాంతంతో ప్రపంచమంతా చాటుతున్న మనజ్యోతి ఆశ్రమ నిర్వహకులు అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటించడం, శ్రీ లహరి కృష్ణ భక్తులకు ఆయన ఉపదేశం పుస్తకాలను ఉచితంగా పుంచుతూ ఆధ్యాత్మిక మార్గంలో సమాజాన్ని పయనింపజేసేందుకు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి వెళ్ళిన కార్యకర్తలు

మంథని ప్రభాతవార్త :



పెద్దపల్లిలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు మంథని డివిజన్ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు మహిళలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఒడ్నాల శ్రీనివాస్ , ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుండి రైతులను మహిళలను కాంగ్రెస్ కార్యకర్తలను పెద్దపల్లి బహిరంగ సభ తరలించారు. పెద్దపెల్లి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి గత రెండు రోజుల నుండి మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శ్రీను బాబు కార్యకర్త సమావేశాలు నిర్వహిస్తూ జన సమీకరణ బాధ్యతలను పలువురు కాంగ్రెస్ నాయకులకు అప్పగించారు. మండలంలోని 34 గ్రామాల నుండి వందల సంఖ్యలో వాహనాల్లో తరలించారు. పలు గ్రామాలు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు మహిళా సంఘాలు నిర్వహిస్తూ తరలి వెళ్లారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న ఉపాధి హామీ సిబ్బంది

గొల్లపల్లి,ప్రభాతవార్త:

ఉపాధి హామీ కూలీల కు పని కల్పించటం తో పాటు వికలాంగులకు అదిక పని దినాలు కల్పించినందుకు గొల్లపల్లి మండల ఏ పి వో, ఫీల్డ్ అసిస్టెంట్లు, టి ఎ లకు వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్లో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఉపాధి హామీ కూలీలకు, వికలాంగులకు అదిక పని దినాలు కల్పించినందుకు అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్,అడిషనల్ డి ఆర్ డి ఓ మదన్మోహన్ ల చేతుల మీదుగా గొల్లపల్లి మండల ఎ పి వో మల్లి వేణు, చిల్వాకోడూర్, లోత్తునూర్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఖలీద్,కొండయ్య, టీ ఏ దేవి సునీల్ లు,అధిక దినాలు పనిచేసినందుకు ఉపాధి హామీ కూలీలు ఏదుల బుచ్చవ్వ చిలువకోడూర్, అడ్డగట్టు మల్లేష్ లోతునూర్ కు అందించారు.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం , నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఐతుపల్లి గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఐకేపీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. ఆధార్ పట్టా పాస్ బుక్ వంటి వివరాలను కేంద్రంలో పెట్టాలని పేర్కొన్నారు. అనంతరం ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాల పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. ఎలక్ట్రికల్ కాంట ను పరిశీలించడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము,జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధు సుధన్, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి సులోచన, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్, ఐకెపి సీసీ పిట్టల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వల్ప భూకంపం

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలంలో బుధవారం ఉదయం ముప్పిరి తోట దూళికట్ట నరసాపూర్ ఎలిగేడు సుల్తాన్పూర్ గ్రామాలతోపాటు అన్ని గ్రామాల్లో స్వల్ప భూకంపం సంభవించింది ప్రజలు తీవ్ర బయోందోళనలు చెందారు

## ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రభాత వార్త ఎలిగేడు:

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న యువ వికాస్ విజయోత్సవ సభకు మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు తరలి వెళ్లారు.

## మండలంలో భూకంపం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కాల్ శ్రీరాంపూర్ మండల కేంద్రం తోపాటు పలు గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున భూమి కం పించిది ఇంట్లో ఉన్న సామాగ్రి చెల్లాచెదురుగా పడటంతో ఇంట్లో ఉన్నవారు బయటకు పరుగులు తీశారు భూమి కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

## ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ జట్టుకు ఎంపికైన గణేష్

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు,స్నేహితులు**

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన తనుగుల తిరుపతమ్మ, జగతి గౌడ్ ల ద్వితీయ కుమారుడు గణేష్ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి పట్టుదలతో చదువులో రాణిస్తూ, వాలీబాల్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో ఎన్నో పథకాలు సాధించి ప్రశంసా పత్రాలు పొంది, 2018 సంవత్సరంలో పోలీస్ బెటాలియన్ 8 వ విభాగం లో, ఉద్యోగం సాధించి బెటాలియన్ విభాగంలో వాలీబాల్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ జట్టుకు ఎంపిక అయ్యానని తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లి తండ్రులు ఆనందంతో ఉప్పొంగారు,. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో రాజస్థాన్ జరిగే వాలీబాల్ పోటీలలో పోలీస్ విభాగం భారత జట్టు తరపున పాల్గొంటానని తెలిపారు. భారత వాలీబాల్ జట్టు తరపున మండలం నుండి ఎంపికవడం చాలా ఆనందదాయకమని , ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం సరికాదు.. కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

**-బిఆర్ఎస్ యూత్ నేతలు గుండు ప్రేమ్,నవీన్ రెడ్డి**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 4,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యూత్ నాయకులు గుండు ప్రేమ్,నవీన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజలకు అండగా ఉండి న్యాయం చేసేందుకని అన్నారు.ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం,గొంతు నొక్కడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.ప్రజల పక్షాన కొట్లాడే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు.వ్యక్తిగత విమర్శలు చేయడం అనే విష సంస్కృతి మానుకోవాలని సూచించారు.ప్రజా క్షేత్రంలో ఒక్కసారైనా గెలిచి మాట్లాడాలని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.బొల్లి రామ్మోహన్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు అని,కడిగిన ముత్యంలా బయటకు వస్తాడు అని అన్నారు.మాట్ల మధు ప్రజా క్షేత్రంలో గెలిచి ప్రజల పక్షాన నిలిచి అండగా ఉన్నా నాయకుడు అని,అలాంటి వ్యక్తిపై అనసవర ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. సిరిసిల్ల లో నెలకోవల్సినా యారన్ డిపో పక్క నియోజకవర్గానికి తరలి వెళ్లడంలో ఆంతర్యం ఏంటని ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. భూములు కబ్జాలు చేయడానికా ప్రజలు మీకు అధికారం ఇచ్చింది అని ఆరోపణలు చేశారు. ప్రజలు మాకు ప్రతిపక్ష హో దఇచ్చారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సర మవుతున్న ఇప్పటివరకు రైతు రుణమాఫీ రుణంగానే మిగిలిపోయిందని,రైతుబంధు రాకుండా పోయిందని,ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ మూలకు పడ్డాయి అని అన్నారు.ఈ సమావేశంలో కడారి నవీన్ రెడ్డి, జీవన్,అసాని శ్రీకాంత్ రెడ్డి,బెంద్రం పవన్ రెడ్డి,పూర్ణ చందర్,కూతురి బాలిరెడ్డి,రంగు అఖిల్, అఫ్రోజ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ పర్యటన నేపథ్యంలో బి ఆర్ ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా తామెలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకున్నప్పటికీ మమ్ములను ఏ కారణంగా అరెస్టు చేసి నిర్భంధించడం రేవంత్ సర్కార్యుతదన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఆవుల వేణు, దేవి వంశీకృష్ణ, గంధం తిరుపతి, ఎండి అజాం, చిదుగు సంపత్, లు ఉన్నట్లు ఎస్సై ఎస్ లక్ష్మణ్ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన తహశీల్దార్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తాసీల్దార్ శ్రీ తలధికారులతో కలిసి బుధవారం కూల్చివేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝూ బుధవారం ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తుండగా గ్రామంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో అక్ర మనిర్మాణాలను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ సందీపకుమార్ ఝూ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రవి

మేడిపల్లి, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ఉమ్మడి రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సామాన్య కార్యకర్తగా ఉన్నా రవి పార్టీ కార్యక్రమాల్లో నిబద్ధతకు పనిచేసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా వినయ్, మండల కార్యదర్శిగా నవీన్ నియమితులయ్యారు. అధ్యక్షు నిగా గెలిచిన రవి మాట్లాడుతూ తన గెలుపుకు కృషి చేసిన యువతకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రవి గెలుపుపట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మ్యాదం వినోద్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, కార్యదర్శి చేపూరి నాగరాజు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం కప్ పోటీల నిర్వహణపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:



సీఎం కప్ పోటీల నిర్వహణపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, పీఈటీలకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ 2024 ఈనెల 7వ 8వ తేదీన గ్రామ స్థాయిలో మరియు 9,10,వ 11 వ తేదీలలో మండల స్థాయిలో క్రీడలు నిర్వహిం చాలన్నారు. క్రీడాకారుల ఎంపిక ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానము క్రీడ నిర్వాహణపై అవగాహన కల్పించారు. సమావేశం లో తహసీల్దార్ బి. రవీందర్, మండల విద్యాధికారి సులోచన, ఆయా పాఠ శాలల ప్రధానోపా ధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ జిల్లా కార్యవర్గం ఎన్నిక బుధవారం పట్టణంలో జరిగింది. జిల్లా అధ్యక్షునిగా శ్రీ గొడిశెల అశోక్ రాజ్, కార్యదర్శిగా వినయ్, సహాధ్యక్షునిగా సాజిద్, ట్రెజరర్ సిహెచ్ హరీష్ మరియు ఉపాధ్యక్షులు వివిధ కార్యదర్శులు కార్యవర్గ సభ్యు లుగా ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా శ్రీ డి. సమర్సేన్ అభినవ్ రెడ్డి మరియు మ్యాక కరుణాకర్ పాల్గొన్నారు



## నర్సింగాపూర్ నుండి పెద్దపల్లి సీఎం సభకు బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ధర్మారం ప్రభాతవార్త :

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామము నుండి నేడు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిరుద్యోగ విజయోత్సవ భారీ బహిరంగ సభ కు బయలుదేరిన నర్సింగాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు.



# ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన

### కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు మంత్రి పొన్నంతో కలిసి వెంకటేశ్వర ఆలయంలో పూజలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం కరీంనగర్ లోని వెంకటేశ్వర ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏడాది కాలంలోనే అనేక బృహత్తర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు..11 నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి స్వతంత్ర భారతదేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గణనీయమైన కీర్తి ప్రతిష్టలు గడించిందని తెలిపారు. అదేవిధంగా 11 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కూడా ప్రభుత్వం దక్కించుకుందని చెప్పారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి: కరీంనగర్ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెలిచాల రాజేందర్ రావు రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రోశయ్య ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆర్థిక మంత్రిగా దశాబ్దాల కాలం పనిచేసి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు.

**రాచకొండ సీపీ తల్లి దశదినకర్మకు హాజరు:** కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగిన రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి శాంత దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు గొట్టే శాంత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గొట్టె భూపతి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఇతర కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. అనంతరం డాక్టర్ ఆకుల శైలజ తండ్రి మృతి చెందగా మంకమ్మ తోటలోని వారి కుటుంబ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు.

## ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలు

### క్రీడలతోనే స్నేహం.. ఉల్లాసం జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో సీఎం కప్ పోటీల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర క్రీడా సంస్థ ఆదేశాల మేరకు, జిల్లలో సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు 36 ఈవెంట్స్ లో పోటీలు నిర్వహిస్తున్న సందర్భములో జిల్లా కమిటీ సభ్యులతో సమావేశామును నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీఎం కప్పును ఆయ గ్రామాలకు, మండలాలకు కేటాయించిన ఆటలను ఆయా క్రీడా ప్రాంగణాలలో విజయవంతముగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి క్రీడ మైదానాలను ఉపయోగించుకొని జిల్లాకు కేటాయించిన వివిధ ఆటలను ఆడిపిస్తూ , అధనముగా టేబుల్ టెన్నిస్, క్యారం బోర్డ్, తైక్వాండో, కరాటే, పవర్ లిఫ్టింగ్, చెస్ వూషూ మొదలగు ఆటలను ఆడించాలని అధికారులకు ఆదేశించారు. ప్రథమ, ద్వితీయ,మరియు తృతీయ బహుమతిలను కేటాయించి గోల్డ్, సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్స్ కూడా విజేతలకు అందజేయాలన్నారు. జిల్లా విద్య శాఖదికారిని అవసరమగు పీటి మరియు పిఈటీలను ఆయ ఈవెంట్ ల వారిగా పోటీలకు నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ యువజన అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారి రాందాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ డిస్టిక్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో.. స్వల్ప భూకంప ప్రకంపనలు

### ఇంట్లో నుండి బయటకు పరుగులు తీసిన జనం

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు మండలం లక్ష్మీపూర్, వెల్ది, వేగురుపల్లి, ఊటూర్, లింగాపూర్, రంగపేట, పచ్చునూర్, లింగాపూర్ పలు గ్రామంలో బుధవారం ఉదయం స్వల్ప భూకంప ప్రకంపనలతో ప్రజలు భయోందోళన కు గురయ్యారు. మానకొండూర్ మండలంలోని పలు గ్రామాలలో ఉదయం కొద్ది సెకండ్ల పాటు భూకంప ప్రకంపనలు గ్రామంలో రేకుల షెడ్లు, ఇండ్లు కదలినట్టుగా అనిపించడంతో ఇంట్లో ఉన్న ప్రజలు భయంతో ఇంట్లో నుండి ఆరు బయటికి పరుగులు తీసినారు. భూకంపం ప్రకంపనలు రావడం మండలంలో మొదటిసారి అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన మహిళలు, కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్. ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే చలో పెద్దపల్లి యువ వికాసం నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుండి మహిళలు (మహిళా సంఘాల సభ్యులు ), మండల కాంగ్రెస్ నేతలు బుధవారం భారీ సంఖ్యలో పలు వాహనాలలో తరలి వెళ్ళినారు.




## పోటీ పరీక్షల ఆశావాహులకు వీఎన్ఆర్ చేయూత

### అభ్యర్థుల కోసం టెట్ ఉచిత కోచింగ్‌టిఎన్జిఓ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించిన నరేందర్ రెడ్డి





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమన్నారు. బుధవారం నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని,పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు.వారి అభ్యర్తన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకుడు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. స్థానిక అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారికి ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ సరిగా లేదని వారు చెప్పగా ఆటస్థలం చదును చేయాలని, ఆటలకు కావలసిన సామాగ్రిని అందించాలని ఎంపీడీఓకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో హిందీ టీచర్ లేరని విద్యార్థులు తెలుపగా వెంటనే భర్తీ చేయాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వంటశాలలో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు మోహన్ రెడ్డి,ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, అభిలాష్, యాదయ్య, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మోడల్ స్కూల్ హాస్టల్, బాలుర బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, బాలికల బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ వంటగది, భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి వంటగది, స్టోర్ రూమ్‌ని కూడా సందర్శించాడు. భోజనం సిద్ధం చేయడానికి ఉపయోగించే ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఇతర పదార్థాల నాణ్యతను, విద్యార్థులకు అందిస్తున్న మెనూపై అదనపు కలెక్టర్ అరా తీయగా, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. వంటగది, భోజన ప్రాంతాలలో పరిశుభ్రత, పరిశుభ్రత యొక్క ఉన్నత ప్రమాణాలను నిర్వహించాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించి చెప్పారు. విద్యార్థుల విద్యా పనితీరును మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు



సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందజేసేలా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో డిఎంహెచ్వో, మండల తహశీల్దార్ సురేష్, హాయ్ శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అర్చన, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, మోడల్ స్కూల్ హాస్టల్ కేర్ టేకర్ సుమలత, ఎంజెపి గర్ల్స్ ప్రిన్సిపల్ సౌజన్య, ఎంజెపి బాయ్స్ ప్రిన్సిపాల్ రవీందర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.